# విషయ సూచిక


1. ఎందరో మహానుభావులు ...
2. కృతులు–పతులు ...
3. శతకాలు ...
4. కావ్యాలు ...
5. సంకీర్తనలు ...
6. చరిత్రలు ...
7. కథలు ...
8. ఉదాహరణలు ...
9. ఆధ్యాత్మికాలు ...
10. సంకలనాలు–వ్యాఖ్యానాలు ...
11. సంపాదకాలు–పరిష్కృతాలు ...
12. సంచికలు ...
13. అనువాదాలు ...

# ఎందరో మహానుభావులు

A. ఆచార్య భావన్, అగస్త్యరాజు సర్వేశ్వరరావు

B. బి. రామరాజు, బయిరెడ్డి సుబ్రహ్మణ్యం

C. చేబ్రోలు చిన్మయ బ్రహ్మకవి, చేరెడ్డి మస్తాన్‌రెడ్డి

D. డి.ఎన్.దీక్షిత్, దుర్గయ్య (దాచేపల్లి)

E. ఎల్చూరి మురళీధరరావు

F.

G. గంటి శ్రీరామమూర్తి

H. డా॥ హరిశివకుమార్

I.

J. జె. కృష్ణమూర్తి, జానుమద్ది హనుమచ్ఛాస్త్రి

K. కె. రామానుజాచార్యులు, కె. వీరరాఘవాచార్యులు, కొండేపూడి సుబ్బారావు, కె. సుప్రసన్నాచార్య, కార్యంపూడి నాగభూషణం, కన్నెకంటి ప్రభాకరశాస్త్రి, కుంటిమద్ది శేషశర్మ

L. యస్. లక్ష్మణమూర్తి, ఎర్రోజు లక్ష్మణాచార్యులు

M. మామిండ్ల రామగౌడు, ఎమ్.ఎమ్. శర్మ, యం.కులశేఖరరావు, ముకురాల రామారెడ్డి, మాడుగుల నాగఫణిశర్మ, మోరా వామనాచార్యులు.

N. నారాయణ శేషుబాబు, నిడుదవోలు శివ సుందరేశ్వరరావు

O.

P. ప్రతివాది భయంకరాచార్యులు, పైడిపాటి సుబ్బరామశాస్త్రి, పెద్దపాటి నాగేశ్వరరావు, పణిదపు ప్రభాకరశర్మ

Q.

R. రావూరి దొరసామి శర్మ, రాచగుండ్ల చంచలరావు, రామడుగు నరసింహాచార్యులు

S. సుకవి, ఎస్.వి. జోగారావు, సర్దేశాయి తిరుమలరావు, సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎస్. యాదగిరాచార్యులు, సూర్యదేవర రవికుమార్

T. తీర్థం శ్రీధరమూర్తి, తాడిచెర్ల వీరరాఘవ శర్మ

U. ఉత్పల సత్యనారాయణాచార్య

V. వి.ఎ.కుమారస్వామి, వి.వి.ఎల్. నరసింహారావు, వడలి మందేశ్వరరావు, వల్లపురెడ్డి బుచ్చారెడ్డి, వసంతరావు వెంకటరావు, వారణాశి వీరనారాయణ శర్మ, వేదుల మీనాక్షిదేవి

W.

X.

Y. ఎర్రోజు మాధవాచార్యులు, ఇరివెంటి కృష్ణమూర్తి, వై.బి.రెడ్డి

Z.



# కృతులు-పతులు

| వ. సం | ప్రచురణ సం॥ | పుస్తకము | ముద్రణదాత | చిరునామా |
|---|---|---|---|---|
| 1. | 1972 | పండరినాథ విఠల శతకం | చిక్కేపల్లి రామచంద్రరావుగారు | నాగర్‌కర్నూలు |
| 2. | 1978 | ఆర్యశతకం ద్వితీయ ముద్రణ | మేకల ఇందిరా శ్రీనివాస్ | హైదరాబాదు |
| 3. | 1980 | చూతపురీ విలాసం | తిరుమల తిరుపతి దేవస్థానం | తిరుపతి |
| 4. | 1981 | తిరుమలేశ శతకం | చిక్కేపల్లి రామచంద్రరావుగారు | నాగర్‌కర్నూలు |
| 5. | 1981 | పరమహంస శతకం | దొంతోజు శంకరాచారి | కారువంగ |
| 6. | 1982 | శ్రీమద్భాగవత మాహాత్మ్యం | తిరుమల తిరుపతి దేవస్థానం | తిరుపతి |
| 7. | 1982 | మహా క్షేత్రం మామిళ్లపల్లి | మెల్గర రంగారావుగారు ఆలయం ఛైర్మన్ | మామిళ్ళపల్లి |
| 8. | 1983 | చక్రతీర్థ మహాత్మ్యం | తిరుమల తిరుపతి దేవస్థానం | తిరుపతి |
| 9. | 1983 | రామోదాహరణం | వెల్దండ వెంకటరావుగారు | చెర్ల ఇటికెల |
| 10. | 1983 | ఉప్పునూతల కథ | డా॥బాలనారాయణ | అచ్చంపేట |
| 11. | 1984 | శ్రీమత్ప్రతాపగిరి ఖండం, (ద్వి.ము.) | కె.బాలస్వామి | మద్రికల్లు |
| 12. | 1984 | సాలగ్రామ శాస్త్రం ద్వితీయ ముద్రణ | రాళ్లపల్లి లీలావతి | హైదరాబాదు |

| | | | | |
|---|---|---|---|---|
| 13. | 1984 | దుర్గాభర్గ శతకాలు | మల్లేపల్లి శేఖరరెడ్డి | రాకొండ |
| 14. | 1985 | ఉదాహరణ పురుషుడు | భారతి సాహిత్య పత్రిక | |
| 15. | 1986 | యోగాసక్తా పరిణయం | ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం | హైదరాబాదు V.V.L.గారి కాలం |
| 16. | 1986 | భువన మోహినీ విలాసం | తిరుమల తిరుపతి దేవస్థానం | తిరుపతి |
| 17. | 1988 | సావిత్రి (సువ్వాల ప్రబంధం) | చిక్కేపల్లి సావిత్రిగారు | నాగరకర్నూలు |
| 18. | 1989 | భాగవత కథాతత్వం | తెలుగు విశ్వవిద్యాలయం | హైదరాబాదు |
| 19. | 1990 | షాద్‌నగర్ రామాచారి షష్ఠిపూర్తి సంచిక | రామాచారి | షాద్‌నగర్ |
| 20. | 1990 | పాలమూరు జిల్లా దేవాలయాలు | తిరుమల తిరుపతి దేవస్థానం | తిరుపతి |
| 21. | 1991 | భైరవకోన మాహాత్మ్యం | గురుబ్రహ్మేంద్రస్వామి | అనుమనిగిరి |
| 22. | 1991 | జినుకుంట రామబంటుశతకం | రంగినేనివారు | జినుకుంట |
| 23. | 1991 | శ్రీరామ వచనాలు | వెల్దండ వేంకటరావుగారు | ఇటికెల |
| 24. | 1992 | యమ్.నారాయణ గారిషష్ఠిపూర్తి సంచిక | మహంకాళి నారాయణగారు | గద్వాల |
| 25. | 1992 | కంకణ గ్రహణం | సురభి కొండలరావు | గుడ్లనర్వ |
| 26. | 1992 | గద్వాల హనుమద్వచనాలు | మహంకాళి నారాయణ | గద్వాల |
| 27. | 1993 | తడకనపల్లె రామయోగి కృతులు | కె.రంగయ్యగారు డిప్యూటి తహశిల్దారు | కర్నూలు |
| 28. | 1994 | కుటుంబ గీత | రామదాసు కృష్ణచార్యులు | పోల్కంపల్లి |



| | | | | |
|---|---|---|---|---|
| 29. | 1998 | క్షేపాల గంగోత్రి | తూము లక్ష్మీ నరసింహారెడ్డిగారు | బూదపురం |
| 30. | 1998 | కావ్యగణపతి అష్టోత్తరం | డా॥బాల్నారాయణగారు | అచ్చంపేట |
| 31. | 1998 | సుబ్రహ్మణ్యో దాహరణం | మీనాకుమారి | పాలెం |
| 32. | 1999 | సోమేశ్వర చరిత్ర | జటమోని నరసయ్యగారు | నాగర్‌కర్నూలు |
| 33. | 2000 | ధీరజన మనో విరాజితం | ఎఖ్బోజు లక్ష్మణాచార్యులు | మహబూబాబాద్ |
| 34. | 2001 | సాయి శతకద్వయం | | |
| 35. | 2001 | వివాహ స్వర్ణోత్సవ సద్దలి | | |
| 36. | 2001 | వైజయంతీ శ్రీనివాస కళ్యాణోదాహరణం | శ్రీరంగాచార్యగారు | పాలెం |
| 37. | 2001 | గీతాచతుష్పథం | చిక్కేపల్లి సావిత్రిగారు | నాగర్‌కర్నూలు |
| 38. | 2001 | స్వర్ణ శకలాలు | తెలుగు విశ్వవిద్యాలయం | హైదరాబాదు |
| 39. | 2001 | స్మృతివాణి | కాకుమాను రంగయ్యగారు | కర్నూలు |
| 40. | 2001 | శారదా రామాయణం | (పునర్వసు శారద) రామాయణ పారాయణ సంఘం రాంకిషన్‌రావు | నాగర్‌కర్నూలు పోల్కంపల్లి |
| 41. | 2002 | యయాతి చరిత్ర (పీఠిక) | పరిష్కృతం | తెలుగు విశ్వవిద్యాలయం |
| 42. | 2002 | స్మృతి పథం | శ్రీరంగాచార్యగారు | పాలెం |
| 43. | 2004 | చంద్రగుండ మఠ చరిత్ర | హిరెమఠం బసవ లింగయ్యగారు | నాగర్‌కర్నూలు |

| | | | | |
|---|---|---|---|---|
| 44. | 2004 | మనోబుద్ధిర్వివాదం | చేపూరు శంకరాచారి | అమరాబాదు |
| 45. | 2004 | సత్యనారాయణ వ్రతకథా సంకీర్తనం | మల్లేపల్లి శేఖరరెడ్డి | రాకొండ |
| 46. | 2004 | ఉమామహేశ్వరం (హరికథ) | ప్రభులింగశాస్త్రి | కొసిగి |
| 47. | 2005 | కళా నీరాజనం షష్ఠిపూర్తిసంచిక | బైరోజు దామోదరాచార్య స్థపతి | వీపనగండ్ల |
| 48. | 2005 | అచల తత్వాలు | వనవాడ రాజయ్య | పాలెం |
| 49. | 2005 | కృష్ణ నమస్కార శతకం | కృష్ణయ్యగౌడు | గోరిట |
| 50. | 2006 | శ్రీమదానందాద్రి పురాణం | శివకృష్ణయ్య ఇంజనీర్ | బిజనపల్లి |
| 51. | 2007 | రుద్రాధ్యాయం | కల్లపు గిరిజాశంకర్ ద్వితీయ ముద్రణ | శాయనిపేట ఎమెస్కో పబ్లికేషన్స్ |
| 52. | 2007 | ఇంద్రేశ్వర చరిత్ర | డా॥ఇల్లెందు శేఖరయ్య | ఇంద్రకల్లు |
| 53. | 2007 | లక్ష్మీపుర నరసింహ కీర్తనలు | శివకృష్ణయ్య | పదర |
| 54. | 2008 | అవధూత పూజా విధానం | భరత లక్ష్మయ్య | గుడ్లనర్వ |
| 55. | 2008 | ఆత్మైక బోధ | జన్ను శ్రీరాములు | గోరిట |
| 56. | 2008 | గోదాదేవి కథ | చిక్కేపల్లి సావిత్రమ్మ | నాగర్‌కర్నూలు |
| 57. | 2008 | కల్యాణ తారావళి | కల్లపుగిరిజా శంకర్ | శాయనపల్లి |
| 58. | 2009 | ఆరు అముద్రిత శతకాలు | ప్రాచ్యలిఖిత భాండాగారం | హైదరాబాదు (జయధీర్ తిరుమలరావు) |



| | | | | |
|---|---|---|---|---|
| 59. | 2009 | నిదర్శనాలు | | |
| 60. | 2010 | ఉమా మహేశ్వర స్థల చరిత్ర | డా॥ఇల్లెందు శేఖరయ్య | ఇంద్రకల్లు |
| 61. | 2010 | ఉమా మహేశ్వర స్థల పురాణం శాసనాలు | ఎన్నం రుక్మాంగదరెడ్డి | వెల్దండ |
| 62. | 2010 | కపిలవాయి గేయఖండికలు | తాడోజు రంగాచారి | చుక్కాపురం |
| 63. | 2010 | అచలానందం | కుమారాచారి | అచ్చంపేట |
| 64. | 2011 | మనోబోధ శతకం | దశరధరావుగారు | పెనిమెళ్లె |
| 65. | 2011 | కరస్థల నాగీ లింగేశ్వర చరిత్ర | బైరోజు చంద్రశేఖర్ సోదరులు | ఎమెస్కో ప్రచురణలు |
| 66. | 2012 | సంక్షిప్త ఆబ్దిక విధానం | | ఎమెస్కో ప్రచురణలు |
| 67. | 2012 | మాంగల్యశాస్త్రం | ఎమెస్కో ప్రచురణలు | |
| 68. | 2013 | విశ్వబ్రాహ్మణులు సంస్కృతీ అనుకరణం | లాలుకోటవెంకటా చారిగారు | హైదరాబాదు |
| 69. | 2013 | హనుమచ్చహస్రం (తాత్పర్యవిశేషాలు) | దేవ కాటమరాజు నరసింహులు | అచ్చంపేట |
| 70. | 2013 | మూడుతరాల ముచ్చట | శ్రీమతి ప్రణయమ్మ రఘురాంరావు | తెల్కపల్లి |
| 71. | 2013 | శ్రీమధాంధ్ర పూర్ణ చర్య ప్రభావం | శ్రీ కాళప్ప, శ్రీ గున్న రాజేందర్ రెడ్డి | |
| 72. | 2013 | నాగమణి | హకీం మురళి | నాగర్‌కర్నూలు |
| 73. | 2013 | బావుచ్చి | | |

# ప్రముఖుల అభిప్రాయాలు

1. మీ జనక పాదుల పరిశ్రమ ప్రశస్తతరమేగాక లోకోపకారకమైనది. ఎన్నో విశిష్ట విషయాలను సంగ్రహించి మహోపకార మొనరించినారు.

***– ఖండవల్లి సూర్యనారాయణ శాస్త్రి, భారతీయ విద్యానికేతన్, ముంగండ. తేది. 11-3-1985***

2. మీ గ్రంథాలు చదివి పొందిన ఆనందానికి మేరలేదు. సృజనాత్మక పరిశీలన పద్ధతులలో ఎన్నెన్నో క్రొత్త విషయాలు విశదీకరించారు. మీ గ్రంథాలు చదివినపుడే మీ దర్శనం చేస్తే బాగుండు ననిపించింది.

***– వసంతరావు వెంకటరావు, విశాఖపట్నం. తేది: 20-2-1985***

3. శ్లో॥ కవిః కరోతి కావ్యాని, లాలయత్యుత్తమోజనాః
తరుః ప్రసూతే పుష్పాణి–మరుద్వహతి సౌరభం

4. ఆచార్య రామరాజుగారు వ్రాసినట్లు ధారాశుద్ధి కవిసార్వభౌమ శ్రీనాథుని జ్ఞప్తికి దెచ్చుచున్నది. ఇక మీ రచనా వైశిష్ట్యము స్వర్గీయ కాశీపత్యవధానిగారి వైదుష్యమును తలంచుకొని మీబోటివారు కొందరైనను ఏదో ఒక శాఖవారికి మాత్రమే కవిత్వముపై గుత్తాధికారము కలదు అను అపోహను తొలగించు చున్నది.

***– శ్రీ వై.బి. రెడ్డిగారు. తేది: 27-4-1981***

5. మీ పుస్తకాలు కొన్ని చదివాను. అన్నీ చూశాను. మీ సరస్వతీ పరివస్య గొప్పది. మీ పాండిత్య పరిణాహం దొడ్డది. మీ కవిత ప్రతి పద రమణీయమైనది.



భావార్థ కమనీయమైనది. మీ స్వతంత్ర కృతములును, సంపాదకత్వం వహించిన కృతులను ప్రదర్శితమైన మీ పరిజ్ఞానము పండిత ప్రపంచ శ్లాఘా శిరఃకంప పాత్రము.

***– డా॥ యస్వీ. జోగారావు, విశాఖపట్నం. తేది: 18-7-1989***

6. డాక్టరేటు మీకు ఒక లెక్కలోనిది కాదు. ఎప్పుడో రావలసినది. బిరుదములు గూడ ప్రసాదింపబడవలసి యున్నది. తెలుగు విశ్వవిద్యాలయమువారు, టి.టి.డి. వారు మీ గ్రంథాలకు సరిపడు ఆర్థిక సహాయము చేసినారు. చేస్తున్నారు. కాని వారు మిమ్ములను మహదాంధ్ర వాఙ్మయాకాశములోని తేజోవిరాజమానమైన తారగా ఎందుకు ప్రచలితం చేయుటలేదో అగమ్య గోచరంగానున్నది.

***– బూర్గుల రంగనాధరావు. తేది: 18-1-1990***

7. మీరు నాకు వినిపించిన పద్యములు ఆంధ్రభారతి కమూల్యాభరణముగా విరాజిల్ల గలవు. మీరు మీ ప్రాంతపు చిన్న పెద్ద కవులను గురించి వ్యాసముల రూపములో ప్రచురింప దలంచినందులకు మిమ్ములను మరియు మీ సారస్వత సేవను కడుంగడు ప్రశంసించుచున్నాను. మీ ప్రయత్నము నిర్విఘ్నముగా నెరవేరుగాక!

***– వానమామల వరదాచార్యులు. తేది: 21-6-1971***

8. మీ గ్రంథములు సరస్వతీ ప్రసన్నతకు నిదర్శనములు. సేకరించిన గ్రంథములు మీ సాహితీ పోషణ నెరుక పరచుచున్నవి. దుర్గాభర్గ శతకములు అలంకార యతిప్రాసాదులపై మీకున్న పరిపూర్ణావగాహన లక్ష్యలక్షణ జ్ఞాన సంపన్నత నిరూపించుచున్నవి.

***– సత్తెనపల్లి నరసింహాచారి, ఎమ్.ఎ. తేది: 30-10-1989.***

# ప్రశస్తులు

మీరచ్చువేసిన ప్రతి గ్రంథం పంపుతున్నందులకు ధన్యవాదాలు. ఇటీవల మీరు పంపిన గ్రంథాలు మూడు లోకాలకు సరిపడునంత సామగ్రి కలవి. ఇది అతిశయోక్తిగాదు. ఎన్నెన్ని విషయాలు చెప్పారు. ఎంత లోకానుభవం ఎంత సాహితీ నిష్ఠ మీ వంటి వారొక్కరుంటే చాలు తెలుగు జాతికే గర్వకారణం. గుర్తింపు కోసం అంగలార్చక కక్కుర్తితో అడ్డదారులు త్రొక్కక, నిస్స్వార్థం, నిర్మలహృదయంతో సాహితీ సేవచేసే మీవంటి మహా గురువులు, మహామనుషులుండడమే ఈ దేశానికి శోభ. ఇది నా మనస్సులో చాలాకాలంగా ఉన్నమాట. మీరొక్కరే నేటి యువతరానికి మార్గదర్శకులు. నేటి యువత నుద్దేశించి మీరొక విలక్షణ సాహితీ గ్రంథం రచించాలని నా కోరిక.

***– ముదివేడు. తేది: 17-5-2001***

మీరు ఏమైనా సంప్రదాయ సాహితిలోని అన్ని ప్రక్రియలను, చేపట్టి మీదైన బాణీ నిరూపించుకున్న విద్వత్కవులు. ఎన్నో చక్కని పాండిత్య విమర్శనా గ్రంథములు చారిత్రక పరిశోధనా నిబద్ధములు వెలయించినవారు. మీపేరు ఆంధ్ర సాహిత్యమున చిరస్మరణీయముగా నుండగలదు. మీ విషయమై నేను బూర్గుల వారి అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను. ఈనాడైనా ఏదైనా ఒక విశ్వవిద్యాలయము మీకు తప్పక గౌరవ డాక్టరేటు పట్టానీయ గలదని విశ్వసిస్తున్నాను. బహు ముఖాల్లో పరిఢవిల్లిన మీ ప్రతిభా పాండిత్య పరిశోధనాత్మక మహా సాహిత్య సృష్టికి, మీ పుస్తకాలన్ని ప్రత్యక్ష నిదర్శనాలు.

***– ఆశావాది. తేది: 7-6-2001***

ఆత్మీయులు, సాహిత్య మహర్షులు మాన్యశ్రీ కపిలవాయి లింగమూర్తిగారి సన్నిధికి– మహాత్మా! మీరు చేయుచున్న సాహిత్యోద్ధరణము భావితరాలవారికి సన్నిధి వంటిది. తాము వయస్సుకు మించిన సాహిత్య వ్యాసంగము చేయుచున్నారు.



వ్రాస్తున్నారు. వ్రాయిస్తున్నారు. ఉత్సాహకులను ప్రోత్సహిస్తున్నారు. వెలుగు చూడని ప్రాచీన కవితా సంపదను కనుగొని లోకానికందిస్తున్నారు. మీ నిరంతర కృషిని అభినందిస్తు అభివందనము లర్పించుకొంటున్నాను.

***– మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం (లలిత కళానిధి) 24-2-2003***

మీరు ఒక వ్యక్తిగా ఏ సంస్థ సహాయ సహకారాలు ఏవిధంగాను లేకుండా చేసిన చేస్తున్న కృషి నిరుపమానము. తమవంటి వారిని గౌరవించకపోతే గౌరవించని వారికే అపఖ్యాతి తప్ప మీవంటి వారికి వచ్చే తక్కువదనమేమి లేదు.

***– యార్లగడ్డ బాలగంగాధరరావు. తేది: 4-10-2003***

ఏ సుకృత ఫలమో మాకు మీపరిచయము గావించినది మీ రచనలలో సూక్ష్మ పరిశీలన మరుగుపడ్డ గతవైభవాలను భావితరాలకు అందించాలనే దీక్ష మేము గమనించాము. వాస్తవానికి మీరట్టి దార్శనికులే– సర్వ సృష్టి ప్రదాతయైన సర్వేశ్వరుడు తమకు పరిపూర్ణారోగ్యమునిచ్చి బ్రోవగలందుకు బహుధా ప్రార్థింతుము.

***– ఎ.వి. బ్రహ్మేంద్రరావు. తేది: 20-3-2004***

సహృదయ మూర్ధన్యులు, నిరంతర సాహిత్య రసోపాసకులు, పంచామృత సాహిత్య వ్యాస సంపుటికి మీరు వ్రాసిన సుదీర్ఘ వివేచనను యథాతథంగా స్వీకరించి దానికి "సహృదయ స్పందన" అనే శీర్షిక పెట్టాను. స్వయంగా కాపీ చేసి అక్కడక్కడ ఆరు అధో జ్ఞాపికలను గూడ చేర్చి ప్రెస్‌కిచ్చాను. నా పరిశోధనకు పరిశీలనకు అత్యంత ప్రోద్బలమైన మహత్తర సమన్వయ పూర్వకాంశాలను ఎన్నింటినో మీరు ప్రస్తావించారు. నేనింతవరకు ఒక విమర్శకుని ఒక విమర్శ గ్రంథానికి ఇటువంటి పీఠిక ఎప్పుడు చదివింది లేదు. మీరు కవులనే కాదు విమర్శకులు అంతర్యాలను గూడ యథార్థంగా దర్శించగల విలక్షణ విమర్శక శిరోమణులు. అందుకే సహృదయ మూర్ధన్యులని మిమ్ములను పిలుస్తున్నాను.

***– ముదివేడు ప్రభాకరరావు. తేది: 22-3-2004***

నా రచన తులనాత్మకంగా పరిశీలించి తప్పొప్పులను విప్పి చెప్పారు. నాకెంతో ఆనందంగా ఉంది. మీ పీఠిక కోసమైనా నా రచనను ప్రచురించుకోవాలి. మేఘసందే శానువాదకులలో మీరు వ్రాసిన వారేకాక మరికొందరు నాకు గోచరించినారు. అయితె వీరనువాదాన్ని నేను చూడలేదు. కాళిదాసు రచనకు ఏది సాటిరాదనేది స్పష్టమేగదా అందుకని నా ధోరణిలో నేననువదించుకొంటు వెళ్లాను. మీరత్యంత శ్రమించి చక్కని పీఠిక రచించి యిచ్చినందులకు సహృదయ పూర్వక ధన్యవాదాలు.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 21-8-2004***

మీ నాన్నగారు జ్ఞాన నిధులు. మహోన్నత మూర్తి ఏదో ఒక సందర్భంలో సభలోను మాట్లాడే అవకాశం కలుగాలని శ్రీనివాసుని ప్రార్థిస్తాను.

***– ప్రొ. సి. బ్రహ్మానందం. తేది: 19-7-2005***

మీరు చేస్తున్న ఈ గ్రంథ కృషి చాలా విలువైనది దాదాపుగా అనితరసాధ్యమైనది గూడ. మీరు ప్రచురిస్తున్న గ్రంథాలలో సార్వజనీనమైనవి ఉంటున్నవి. సాలగ్రామ శాస్త్రం, నమకానికి భాష్యం మొదలైనవి. అట్లాగే ప్రాంతీయమైనవి కొన్ని ఉంటున్నవి. మీ ప్రాంతంలోగల పుణ్యక్షేత్రాలకు సంబంధించినవి ఈవిధమైన సవ్యసాచిత్వ ప్రదర్శన చేస్తున్న మీరు ఎంతో అదృష్టవంతులు. ఈ అదృష్టం మీకు భగవంతుడిచ్చిన వరం. మీకు లభిస్తున్న ద్రవ్యదాతలు ప్రచురణ కర్తలు అందరు కలిసి ఈ సత్కార్యాన్ని చేస్తున్నారు. వీరందరికి నా అభినందనపూర్వక అభివాదాలను తెలియజేస్తున్నాను.

***– డా॥ పోలేపెద్ది. తేది: 11-8-2005***

నాన్నగారు అక్షరాన్ని ఆరాధించటంలో కృతకృత్యులైనారు. అసలు ఆ పొంగు రక్తంలో ఉన్నపుడే ఆకృతి సార్థకమవుతుంది.

***– రసరాజు. తేది: 28-8-2006***



లింగమూర్తిగారు మహా కవుల కోవకు చెందిన పండిత కవులు. మారుమూల ప్రదేశంలో నివసించే మహా కవులకు మహానగరాలలో నివసించే కవులకు లభించినంత పేరు ప్రఖ్యాతులు లభించకపోవటం ఈ కాలపు ప్రచారయుగ ప్రధాన విషాద చిత్రం. అయినా వారు సరస్వతీ పుత్రులు కాకపోరు.

***– మునిపల్లె రాజు తేది: 29-1-2007***

సహృదయ మనస్వీ–సాహిత్య తపస్వీ

మీ గ్రంథాలు సర్వజనులకు శిరోధార్యాలు – పాథేయాలు–ఉపాధేయాలు– విజ్ఞాన నిధులు– ఒక్కొక్క పుస్తకం ఒక విజ్ఞాన ఖని భక్తి రసధుని. అమలోదాత్త భావ తరంగిణి– ఎన్నెన్ని విషయాలు రాసులు పోశారు. ఎన్ని అమోఘ సమన్వయాలు చేశారు. ఆశ్చర్యం వేస్తుంది. సృష్టిలో ఏ వస్తువు వ్యర్థంగా సృష్టించబడలేదు. ప్రతిదానికి ఒక ప్రయోజనం ఉంది. ప్రతి వ్యక్తికీ కర్తవ్యముంది. ఎవ్వరు తనను గురించి అల్పంగా న్యూనంగా భావించి కించపడవలసిన పనిలేదు అనే ఆశాజ్యోతిని వెలిగించి ఆత్మ విశ్వాసాన్ని కలిగించే రచనలు మీవి.

***– ముదివేడు ప్రభాకరరావు. తేది: 26-7-2007***

సాహిత్య సరస్వతీ సమారాధకులు, వయోజ్ఞాన వృద్ధులు, భగవంతుడు ఒక్కొక్కరిని ఒక్కోవిధంగా అనుగ్రహించాడు. మిమ్ములీవిధంగా అనుగ్రహించాడు ధన్యోస్మి. పూర్వం గణపతి నేను వ్రాయ గలిగినంత వేగంగా నీవు భారతం చెప్పగలవా! అని అడిగాడట. అదేవిధంగా నేను ప్రచురించ గలిగినంత వేగంగా మీరు నా గ్రంథాలన్ని సంపూర్ణంగా చదువగలరా! అని పాఠకుల నడిగినట్లుగా శరపరంపరలుగా కృతులు ప్రచురిస్తున్నారు. అభినందనీయమైన అంశమిది.

***– పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి. తేది: 27-7-2007***

బాబుగారూ! మీరు పంపిన నాలుగు పుస్తకాలు అందినవి. ఆనందం కలిగింది. ఆ పుస్తకాల పీఠికలను అభిప్రాయాలను ఏకబిగిన చదివాను. ఆనందం ఇంకా

అధికమయింది. నాపట్ల మీకుగల అభిమానానికి కృతజ్ఞతలు. మీ నాన్నగారు జ్ఞానవృద్ధులు వయోవృద్ధులైగూడ చాలా గొప్ప సత్కార్యాలు చేస్తున్నారు. పరమేశ్వరుడు వారిచేత చేయిస్తున్నారు, చేయించుకుంటున్నాడు. ఆవిధంగాగూడ వారు అదృష్టవంతులు. నా ప్రక్కనగల లైబ్రరీలో ఒకే ఒక కవి వ్రాసిన పుస్తకాలలో మీ నాన్నగారు వ్రాసినవే ఎక్కువగా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది.

***– డా॥ పోలెపెద్ది రాధాకృష్ణమూర్తి. తేది: 17-4-2008***

పాతూరి రఘురామయ్య త్రిశతిలో మీ పీఠికలు లేఖలు చూసి మీ కలం నడుస్తున్నందుకభినందిస్తూ మీ ఛందఃకవితా ప్రతిభకానందిస్తున్నాను. ఇంత కృషి, ఇంత జ్ఞాపకశక్తి, సేవాదృష్టి, విశేషం. సహృదయ సాహిత్య చక్రవర్తి మీరు విద్వత్కవి. నిరంతర కవి.

సులక్షణ సారంలోని గణ ప్రస్తారం చూసి భయపడి వదిలేసిన విశేష వృత్తాల మీద నాకే ఆసక్తి లేదు భావం ముఖ్యం. భక్తి నాకు నచ్చునిది. జనానికి నీతి కావలె. విశేష పద్యాల పుస్తకాల పట్టిక మీరు చూపించింది నన్నాశ్చర్య పరిచింది.

***– డా॥ మలయశ్రీ. తేది: 21-4-2008***

మీరు ఈ కాలపు కవులు కారు అయిదారు వందల ఏండ్ల క్రితము విజృంభితముగా నుండిన కండ గలిగిన కావ్య ప్రబంధముల కాలము నాటి కవులు. చిత్ర కవిత్వ నిర్మాణము నందు చేయి తిరిగినవారు.

***– మునిపల్లె రాజు. తేది: 29-1-2009***



# శతకాలు

## పండరినాథ విఠల శతకం

పండరినాథ విఠల శతకం అందినది. గాకార ప్రాసముపై ఉత్పలములనల్లిన మీ కవితా నైపుణ్యమునకు జోహారు.

***– మామిండ్ల రామగౌడు. తేది: 19-10-1972***

కేవలం గకారప్రాసతో శతకమంతా నడిపించవల్సిరావడం మీ కవితా మహాశ్వానికి మరింత వేగం ప్రసాదించిందే గాని వెనకకు లాగలేదు. నుతి షష్ఠ-షష్ట్యంతాను చింత గాథాత్రింశిక లోకపంచాశిక శీర్షికలు పరమ సార్థకాలు భక్తిభావ నివేదకాలు.

***– వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 19-10-1990***

## ఆర్య శతకం

ఆర్యశతకము చిత్ర పదియనుట సార్థకము. ప్రతి పద్య చమత్కృతి యతికృతి యియ్యది రమణీయము. ప్రాచీన చిత్ర కవిత సాధారణముగా శబ్దాశ్రయము. మీ చిత్రపది అర్థాశ్రయము. కావున మీ రచన అర్థచిత్ర కవితయని వక్కాణింపనగునని నాయాశయము. ***– రావూరి దొరసామి శర్మ. తేది: 18-7-1980***

మీ గ్రంథములన్నియూ కూడ పాండితీ పటిమకు వరిపిడి పట్టే సానరాళ్ళు అయితే పిట్ట కొంచెం కూత ఘనం. అన్నట్లు నా ఉద్దేశ్యములో మీ గ్రంథములన్నియూ ఒక ఎత్తు మీ ఆర్య శతకము ఒక ఎత్తు. ఈ గ్రంథములో మీరు చూపిన శబ్దచమత్కార ప్రదర్శనము అపూర్వము. బహుదా ప్రశంసనీయము. ఇది మీ కీర్తిని దూరము వినిపింప జేయగల కపిలవాయి–కపిలవాయి= దూరమునకు వినిపించు మోట శబ్దం.

చేతికందుబడిలో పెట్టుకొని విశ్రాంతి వేళలో వినోదాత్మకముగా పఠించి మానసికోల్లాసమునందుటకు ప్రయోజనపడే గ్రంథమిది. మీరడగుకున్నను ఈ అభిప్రాయమును ఈ గ్రంథమే నాచే వ్రాయింపజేసినది.

***– బయిరెడ్డి సుబ్రహ్మణ్యం, తిరుపతి. తేది: 19-9-1985***

ఈ శతకం ఇంతకుముందే చదువకపోయినందుకు పరితపిస్తున్నాను. నా సంతోషం దాదాపు ఇరువది సంవత్సరాలు వెనుకబడినందుకు విచారిస్తున్నాను. ఈ శతకాన్ని మళ్లీమళ్లీ చదువుకుని ఎంతో ఆనందిస్తున్నాను. ఈలాంటి కొన్ని వ్యాకరణ చమత్కారాలను కావ్య జగత్తులో పెట్టిన పద్యాలు, నా జంటనగరాలు కావ్యంలో కొన్ని ఉన్నవి. మీ పరిశీలనకు, ఉపజ్ఞకు చేతులు జోడిస్తున్నాను. శతక వాఙ్మయంలో నూతనతను తెచ్చినవారు నా దృష్టిలో మీరొక్కరే కనిపిస్తున్నారు.

***– ఉత్పల. తేది: 17-5-2001***

మీ ఆర్యశతకం అద్భుతంగా ఉంది. తెనుగుదనానికి, తెలుగు పదాలకు అది కొత్తదనాన్నిచ్చింది. మీ ప్రతిభకు దర్పణమయింది.

***– సూర్యదేవర, 29-5-2001***

మీ ఆర్యశతకం చదువదగింది. దుర్గాభర్గ శతకాలు పదిలపరచుకొనవలసిన పుస్తకం.

***– గజానన్ ధామన్, మంథని. తేది: 30-9-2006***

## వీరబ్రహ్మ శతకం

విశ్వనాథ కవి రచించిన వీరబ్రహ్మ శతకాన్ని పునర్ముద్రించిన విజ్ఞానాశ్రమం వారి కభినందనలు. శతకం చక్కని ధారతో సాగింది. పునర్ముద్రణ లేకుంటె ఏ రచన గూడ ఈనాటి స్థితిగతులను బట్టి నిలువజాలదు. బండ్ల కెత్తబడియున్న ప్రాచీన-అధునాతన పద్యసాహిత్యపు రేపటి స్థితిగతులను తలుచుకుంటె దిగులుగా ఉంటుంది.

***– సూర్యదేవర. తేది: 29-4-2008***



శ్రీ విశ్వనాథకృతమైన దీని ముఖచిత్రం గూడ దివ్యతరంగా ఉంది. పద్యాలలోని భావాలన్ని బ్రహ్మేంద్రుని తత్వ నిరూపకంగానే ఉన్నవి. పద్య ధారాశుద్ధి గూడ ఆకర్షకంగానే ఉన్నది. శబ్ద పరిష్కరణ విషయంలో మీరింకా కొంత జాగరూకత వహించవలసి యున్నదేమో అనిపించింది. గర్వర్చన మీరు ప్రస్తావించారు. మీరు సాహిత్యారాధకులుగదా! (నేను దీనిలో పద్యక్రమం మాత్రమే సవరించితిని).

***– వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 6-7-***

## తిరుమలేశ శతకం

తిరుమలేశ శతకము అందినది. చదివి సంతసించితిని. మీ యీ లఘుకృతి నేటి మానవుల స్వభావములకు అద్దము పట్టుచున్నది. పైగా మీ లోకజ్ఞతను చాటుచున్నది.

***– తీర్థం శ్రీధరమూర్తి. తేది: 7-11-1981.***

తిరుమలేశ శతకము పాండురంగ, ఆర్య శతకాల కంటె మరింత ప్రౌఢ భావబంధురంగా ఉంది. ఎత్తు గీతలోని రెండు పాదాలకు ప్రాకిన మకుటం ప్రాచీన మహాశతక కవుల ఎత్తు గీతలను తలపిస్తు పరమ ప్రమోద సంధాయకంగా ఉంది. రెండు, మూడు సంఖ్యలు గల పద్యాలు చేమకూర కవితా చమత్కారాన్ని గూడా మ్రింగి పుట్టినట్లున్నాయి.

ఫలాను మేయాః ప్రారంభాః అన్నట్లు రఘువుల ప్రజ్ఞను తలపింపజేయు నేటి మనుష్యుల కార్యకరణ వైచిత్రి ప్రస్తుతింపక మానలేము గదా!

డిగ్రీలు, పాలిటిక్స్, కాసులు, టక్కరితనం, సామర్థ్యాన్ని, ధర్మాన్ని, శీలాన్ని, సన్మార్గాన్ని మ్రింగి పారేస్తున్న కాలంలోను మంచికి రోజులు లేవన్న సత్యాన్ని చాలా రమ్యంగా చెప్పారు.

ఇట్లాగే లోకాన్ని కాచి వడపోసిన సూక్తులు మందార మకరంద ధారలలాగా శతకమంతటా స్రవిస్తున్నాయి.

***– డా।। వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 19-10-1990***

# దుర్గా భర్గ శతకాలు

దుర్గాభర్గ శతకములు చాల ఉపయోగకర గ్రంథం. అలంకారాలు బాగా వివరింపబడినాయి. స్తోత్రాలు బాగున్నాయి. పుణ్యమూ, పురుషార్థమూ రెండూ దక్కినాయి. అలంకారాల సంక్షిప్త నిర్వచనాలు నాకు చాలా ఉపయోగపడతాయి.

ఈలాగే ఛందస్సుల గూర్చి గూడ వ్రాయరాదూ, ఒకే భావాన్ని (దుర్గ) అనేక విశిష్ట ఛందస్సులలో వ్రాసి ఆ ఛందస్సుల గణాలను తుదను తెల్పితే పరిశోధకులకు చాలా ఉపయోగం. తెలుగులో పద్యవిద్య నశించిపోతున్నది. ఈ వచన పద్యాలు, "బుల్లి" (మినీ) పద్యాలు వచ్చి పద్య శిల్పాన్ని నాశనం చేసినాయి. తెలుగులో ఉన్నటువంటి పద్య విద్య భారతీయ భాషలలో– సంస్కృతంతో సహా దేంట్లోను లేదని నా విశ్వాసం. అటువంటి పద్య విద్య నాశనమైపోతూ ఉంది.

***– సర్దేశాయి తిరుమలరావు, అనంతపురం. తేది: 15-12-1984***

లక్షణ శాస్త్రమునకు లక్ష్యంగా మీరు రచించిన ఈ శతకాలు చక్కగా ఉన్నవి.

***– ప్రొ|| కె. సుప్రసన్నాచార్య. తేది: 8-2-1985***

దుర్గాభర్గ శతకములను గూడ చదివినాను. అత్యంత ఆహ్లాద పరచినవి. పాండిత్యములవరుచుకొను వారికి శిరోధార్యములు. చక్కని నుడికారముతో, పదగుంభనముతో, సరళ సుందరంగా సాగింది మీ రచన. వ్యాకరణము బోధించుచు అద్భుతమైన భావములను వ్యక్తీకరించుట సామాన్యుల కసాధ్యము. మీ లేఖిని రెండు గుఱ్ఱములపై స్వారీ చేసినది. అంతేకాదు మీ పాండితీ ప్రకర్షను చక్కగా ప్రదర్శించినది. పాఠకుడు ఎంతో లాభపడుతాడు గూడ.

***– కె. ప్రభాకరశాస్త్రి, డిప్యూటీ తహశీల్దారు, పొదిలి. తేది: 10-2-1985***

దుర్గాభర్గ శతకములు చాల బాగున్నవి. సులువైన లక్ష్యగ్రంథమును ఒక దానిని సాహిత్యలోకమునకు అందించారు. చాలా సంతోషము

***– డా||హరిశివకుమార్, ఎమ్.ఎ., పిహెచ్.డి., రీడర్ ఇన్ తెలుగు,***
***కాకతీయ యూనివర్సిటీ, తేది: 13-2-1985***



తమరు సౌహార్థముతో పంపిన సాలగ్రామ శాస్త్రమ్, దుర్గాభర్గ శతకములను చదివితిని. అలంకార శాస్త్రములోను, ఛందో విషయములలోను మీరెంతో కృషి చేసినట్లు గ్రహించితిని. అలంకారములను ఇంకా కొంత విపులీకరించి వ్రాసియున్నచో భాషా ప్రవీణ మొదలైన తరగతులకు ఉపయోగించునని తలంతును.

పద్య రచనలో మీరు చూపిన ప్రజ్ఞ అనల్పమైనది. ఆటవెలదులలో ఇంత చక్కగా అలంకారములను వివరించుట సామాన్యము గాదు. అదే విధముగా యతి, ప్రాసల విషయములలో కూడా మీరెంతో నిపుణతగా నిరూపించినారు. ఆధునిక కాలంలో ఇట్టి గ్రంథములు ఎంతో అవసరమని తలంచుచున్నాను.

***– కార్యంపూడి నాగభూషణం, సీనియర్ తెలుగుపండిట్,***
***జడ్.పి. హెచ్.ఎస్.వలపర్ల, ప్రకాశంజిల్లా. తేది: 26-2-1985***

దుర్గాభర్గ శతకముల వలన తమ ఛందోలంకారముల పరిణతి తెలియుచున్నది. తమరి పరిశ్రమ దొడ్డది. మీరు రాజధాని నగరమున నుండవలసినవారు. స్థానమును బట్టి గూడ విశేషమందును గదా!

***–పైడిపాటి సుబ్బరామశాస్త్రి. తేది: 2-5-1987***

మీ పుస్తకములయందలి భాష అమూల్యము. దుర్గాభర్గ శతకము మరియు ఆర్యశతకమునందలి పద్యములను చదువుచుండగా నిగూఢమైన కవిత్వానికి నిదర్శనంగా విపులీకరించి చెప్పినపుడు అద్భుతంగా కన్పడుచున్నది. మీరు భాషలోను కవిత్వంలోను ఎంతో కృషి చేసినారు.

***– రామడుగు నరసింహాచార్యులు, అశ్వాపురం. తేది: 5-11-1989***

దుర్గాభర్గలలో ఆలంకారిక ఛందశాస్త్ర రీతులు నడిపిన తీరభినంద్యము.

గీ|| గర్గ సంహిత సన్నిభ దుర్గభర్గ–శతక సంపుటి యనుట భీ కృతముగాదు
స్వీకృత మిదెవ్వనికినైన శ్రీకరమ్ము–కరము విజ్ఞానదమ్ము ఏకాలమందు.

***– సుబ్రహ్మణ్య శాస్త్రి, నంద్యాల. తేది: 24-9-1990***

## జినుకుంట రామబంటు శతకం

జినుకుంట రామబంటు శతకం చదివినాను. పరిశోధనాంశాలు పొదువుకున్న అత్యాధునిక వస్తు విన్యాస సుందరమైన శతకం. నాగరిక జీవనపు బండారం పూర్తిగా బయటపెట్టినారు. రవిని గొల్చుట బదులు పైరవిని గొలుచవలసిన రోజుల్ని గూర్చి రమ్యంగా చిత్రించారు.

***– వి.వి.ఎల్. నరసింహ్మారావు. తేది: 11-2-1992***

ఈ శతకంలో ఈనాడు జరుగుతున్న అవినీతి అక్రమాలు నైతిక పతనాల ప్రమాణాలు దిగజారుట మొదలైన విషయములను గూర్చిన పద్యములను 108 వ్రాశారు. చాలా సులువుగా వేమన పద్యాలను పోలియున్నవి. మీరు చేయుచున్న ఈ సాహిత్యసేవ అమరం– అద్వితీయం–అపూర్వం.

***– వడ్లపూడి చంద్రశేఖర శాస్త్రి. తేది: 13-3-1992***

జినుకుంట రామబంటు శతకం చదివినాను. ప్రస్తుత పరిస్థితిని వివరించారు బాగుంది. దీనిలో 76వ పద్యమున 3వ పాదము కన్ను మొరగితి ఆటవెలది పడినది– ఇది వ్రాయ సాహసించినాను. దోషంగా భావించక మన్నింతురని ప్రార్థన.

***– శనగవరపు రవిశంకర హృషికేశ శర్మ, నర్సాపురం. తేది: 24-5-1994***

మీరు దయతో పంపిన రామబంటు శతకం అందింది. అమూలాగ్రం చదివి ఎంతో ఆనందించాను. పుస్తకం పంపి ఆ అవకాశం కలిగించినందులకు మిక్కిలి కృతజ్ఞుడిని.

***– శేషేంద్రశర్మ. తేది: 15-10-1994***



## గద్వాల హనుమద్వచనములు

తెలుగు వచన వాఙ్మయాన్ని పరిపుష్టం చేస్తూ ప్రాచీన వచన రచనలను తలపింపజేస్తూ ఈ ప్రక్రియలోగూడ మీ ప్రావీణ్యతను నిరూపిస్తూ మీరు వ్రాసిన వచనాలు సరళ సుందరంగా, భక్తి బంధురంగా, మనోహరంగా ఉన్నాయి. అంతేకాదు ఆంజనేయ చరిత్రను మీరు మీదైన రీతిలో ఇందులో ఎంతగా నిక్షిప్తపరిచారో తలచుకుంటె, చదువుతుంటె ఎంతో ఆశ్చర్యం, ఆనందం కలుగుతున్నది. మీ కృషి అమోఘం.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 13-7-1995***

తెలుగులో వచన ప్రక్రియ జనాదరణకు నోచుకోలేదు. ఆ ప్రక్రియకు విశేష పరిజ్ఞానమవసరము. అది కూడా కారణము కావచ్చును. మీరీ ప్రక్రియను చేపట్టి సమర్థముగ నిర్వహించితిరి.

ఈ వచనాలలో హనుమత్సుధ వంటి గ్రంథములలోకంటె ఎక్కువగా హనుమంతుని విరాట్స్వరూపమును, అనంత లీలా విలాసములను చిత్రించితిరి. పురాణ, ఇతిహాస ఉపనిషదాదులలోని భక్తి జ్ఞాన సమన్వయము సరళముగ వివరించితిరి. జిజ్ఞాసువులకు మీ గ్రంథముపయోగికారి అనుట అతిశయోక్తికాదు.

***– గడియారం రామకృష్ణ శర్మ. తేది: 4-8-1995***

మీబోటి కృషీవరుల పల్లెవాసులకు ఏ కఠిన పద్యాల్లో పదార్థం మంజరియో యుండిన అర్థ తాత్పర్యములకు మింగుడుపడదు. కాని తమరు వ్రాసిన హనుమ ద్వచనాలు చిక్కని పాలపై మిసిమి చిందిన మీగడ పంచదారలతో మెక్కిన భంగి అన్నట్లు ఎంత చదివినా చదవాలనే తపన తీరటం లేదు. రాముడులేని రాజ్యాలు ఉన్నా హనుమడు లేని దేవాలయం లేదు.

***– గంధం గోవింద రెడ్డయ్య. తేది: 19-4-1996***

గద్వాల హనుమద్వచనములు చదువుతుంటే తల తిరిగిపోయింది. ఏమియాశైలి ఎన్నెన్ని క్రొత్త విషయాలు. ఎంత జ్ఞానము. విషయ విపులీకరణ – రచనా నైపుణి.

***– బూర్గుల రంగనాథరావు. తేది: 17-4-1998***

## కృష్ణ నమస్కార శతకం

మీ సంపాదకత్వమున వెలువడిన కృష్ణ నమస్కార శతకమును సంపూర్ణముగా చదువుకొని ఎంతో ఆనందించినాను. మీ పరిశోధన పరిష్కరణకు ముగ్ధుడనయ్యాను. ఖిలమైపోతున్న ఒక మహాకవి కవితను భక్తియుక్తతను ఉద్ధరించిన సుకృతాత్ములు మీరు. ఈ మంచి గ్రంథాన్ని ముద్రణ చేయించిన ద్రవ్యము భవితవ్యమునకు పెట్టుబడి కాగలదు. మీరును వారును బహుపుణ్యులు. ధన్యులు. భగవంతునికి సంప్రీతి పాత్రులు

***– ఉత్పల. తేది: 16-2-2006***

కనీసం రెండు శతాబ్దాల ప్రాచీనత గలిగిన అజ్ఞాత కవి కృష్ణ నమస్కార శతకము సంపాదించి పరిష్కరించి సూర్యాలోకన భాగ్యము కలిగించిన నాన్నగారి కృషి ప్రశంసాతీతం. వారికి నా హృదయపూర్వకాభివందనములు. ఈ శతకం ఎంతో రమ్యముగా ఉండి కవి నామం తెలియకపోవటం దురదృష్టం. దీన్ని ప్రకటించిన కృష్ణయ్యగౌడు గారికి హృదయపూర్వకాభినందనలు.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 16-2-2006***

"కృష్ణ స్వామికిన్ మ్రొక్కెదన్" మకుటం విలక్షణముగానున్నది. పద్యము ఎంతో సుందరముగా నున్నది. ఆ మహానుభావుడెవరో మీరీ కృతిని రక్షించి ప్రకటించి గొప్ప మేలు చేసినారు. మీ పీఠిక చాలా బాగున్నది.

***– శ్రీ పెరంబదూరు లక్ష్మణమూర్తి. తేది: 20-12-2007***



కృష్ణస్వామికిన్ మ్రొక్కెదన్ కవి గారి కలం ధన్యమైనది. 35వ పద్యంలో భాషాయుద్ధం ప్రయోగం హత్తుకొంది. భాగీరథీ విశ్వకృష్ణుడు వేణువును మ్రోగించ కుండా వుండలేదు. అందుకే 69వ పద్యంలో మురళీగానం వినిపించాడు. శతకం పాఠకునితో కరచాలనం చేసింది. ఈ శతకాన్ని సంపాదించి పరిష్కరించడంలో మీరు కృతకృత్యులైనారు.

***– రసరాజు. తేది: 22-11-2009***

## మనోబోధ శతకం

మీరు పరిష్కరించి యిచ్చిన ఈ శతకానికి పీఠిక కూర్చి శ్రీ శ్యామసుందర్ ప్రచురించినాడు. పీఠికలో మీ నిరత సాహితీవ్రతాన్ని, శిష్యవాత్సల్యాన్ని సాహిత్య ప్రచారాన్ని చక్కగా విశదీకరించినాడు. అందముగా ముద్రించినాడు కాని ముద్రణా దోషాలు నివారింపలేకపోయినాడు.

***– శ్రీ లక్ష్మణమూర్తి. తేది: 29-8-2010***

శ్రీ గురువయ కవి రచించిన ఈ శతకం పఠితృ మానసములకు ద్వైతాద్వైత సిద్ధాంత ప్రబోధకముగా చక్కగా నడిచింది. మీ పరిష్కరణలో పఠితలకు పరమానందం సంధించారు. మాండలికము హితబోధకంగా నడిచింది. శతక ప్రారంభమే అందుకు నిదర్శనం.

"శ్రీదేవదశిరోమణి ప్రధిత వారసింజాన మంజీర" (పద్యం పూర్తి) శతకంలో గురువయ కవి పితృభక్తి ప్రకటిస్తు సర్వేశుణ్ణి చింతింపుమంటు మనస్సును ప్రబోధించటం విశేషం– "ఆత్రేయాన్వయజాతుదబ్బనకు గౌరాంబా మహా సాధ్వికిన్

పుత్రుండీ గురువాహ్వాయుండు" పద్యం పూర్తి.

ద్రవ్యదాత పోనుగోటి వంశ పరిచయం శ్రీ దండుగల శ్యాంసుందర్‌గారి నివేదన సమగ్ర సుందరంగా ఉన్నాయి. శ్రీశు సర్వేశు కరుణను చెలగుచుండి. (పద్యం పూర్తి) గ్రంథకర్త పరిష్కర్త– ఇద్దరు ధన్యులైనారు.

***– వి.వి.ఎల్. నరసింహారావు***

## సాయి శతక ద్వయం

మొదటి దానిలో 109 రెండవ దానిలో 108 తరువాత శ్రీ సత్యసాయి అష్టోత్తరం భజ గోవిందాన్ని జ్ఞప్తికి తెస్తూ భక్తి నిర్భర కావ్యాలుగా రూపొందాయి.

కరుణించు శరణంటి సాయింపుమురా మూఢమతే

శ్రీకర దత్తాత్రేయా సాయి మంగళమయ్య నమో సాయి

ఇవి గొంతెత్తి గుండెలోనుండి దూసుకొని వచ్చేటట్లు పాడేవారు వ్రేళ్లపై లెక్కించ దగినవారే. వీరిలో మీరు ప్రథమగణ్యులు.

***– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 2-3-2001***

"కస్తూరి రంగరంగా మాయన్న కావేటి రంగరంగా" బాణీలో నడిచిన "శ్రీకరా షిరిడివాసా" బాగుంది.

"శ్రీకర దత్తాత్రేయ సాయి" భజన సంప్రదాయంలో భక్తి సంభరితంగా ఉన్నది. దీనికి మంచి ప్రచారం వస్తుంది. సాయి మందారాలలోని భక్తులకు ఈ అష్టోత్తరం బాగా ఉపయోగపడుతుంది. భక్తితో పాడుకోవటానికి వీలుగా ఉంది ఊ మూడు పేజీలు చిన్న పాకెట్‌బుక్‌గా ఇస్తే బాగుంటుంది.

***– పోలేపెద్ది. తేది: 16-5-2001***



# కావ్యాలు

## చక్రతీర్థ మహత్మ్యం

మొన్న శయనైకాదశి ఉదయము అనుష్ఠానము చేసికొని కూర్చున్నంతలో మీరు దయతో పంపిన చక్రతీర్థమహాత్మ్యము వచ్చి చేతికందినది. కన్నుల కద్దుకొని వచ్చి ఒక్క పట్టున ఆద్యంతము చదివి ఆనందించితిని.

ప్రాంతీయములగు పలుకుబడులలో ధారావాహికముగా, మనోహారణముగా సాగిన మీ పద్యరచనము నన్నమితముగ ఆకర్షించినది. అందందుగల సాహిత్య విశేషములను హృదయంగమములుగానున్నవి. మీరిట్టి కవిత్వపు వందలు పంపగలరని తెలిసి మిక్కిలి సంతోషించితిని.

***–ఎఱ్రోజు మాధవాచార్యులు. 27-7-2980***

కపిల కన్నులు– కపిల గడ్డము– కపిల జడలు మేమెరుగుదుము. కపిలవాయి నెరుగుట మాకు క్రొత్త. చక్రతీర్థ మహత్యం చదివిన పిమ్మట మా లింగమూర్తియే అనిపించినది. కపాల వేదన దోదూయమానసులైన మావంటి వారికి మీ కృతులు ప్రాచీనాంధ్ర వికృతులను తలపునకు తెచ్చి హృదయాహ్లాదమొనరించినవి. మీకు చరిత్ర, పరిశోధనకు, దయన స్వీయ కథనము ఇక్కడనే మన బాంధవ్యము ముటంకం పాడివలె అతికినది.

***–నిడుదవోలు శివ సుందరేశ్వరరావు. తేది: 31-7-1980***

మీ పుస్తకం చదివి మృగతృష్ణల వెంబడి వెళ్ళి పడియను దర్శించిన అనుభూతిని పొందినాను. వచన కవిత, వచన పద్యం వంటి నిర్లక్ష్య, అలక్ష పదజాలం విస్తరిస్తున్న ఈరోజుల్లో మా మిత్రుడొకడు ప్రామాణికమైన మార్గకవితలో కావ్య రచన చేయడం నాకు ఎంతో గర్వం కలిగించింది.

***– వల్లపురెడ్డి బుచ్చారెడ్డి. తేది: 3-8-1980***

మీ తండ్రిగారి రచనలు ప్రతాపగిరి ఖండము, చక్రతీర్థ మహత్మ్యం చదివినాను. మిగులు బాగున్నవి. వారి కవిత్వం ఒక అమృత వాహినియే.

***-విక్రాల శేషాచార్యులు. తేది: 3-8-1984***

తమరి చక్రతీర్థమహత్మ్యం పలుమార్లు చదివింపబడినది. మొదటి రెండాశ్వాసములు ప్రబంధకవుల పోకడలను తలపించినవి. కావ్యమంతా అదే శైలిలో నున్న కవులు, పండితులు తమరికి బ్రహ్మరథము పట్టియుండెడివారు. కాని మీ నిజమైన వ్యక్తిత్వము తక్కిన మూడాశ్వాసములలో ప్రస్ఫుటముగా ద్యోతకమవుతున్నది.

***– మోరా వామనాచార్యులు. తేది: 16-11-1987***

## శ్రీమత్ప్రతాపగిరి ఖండము

గ్రహించిన వస్తువు చారిత్రక వృత్తాంతాలలో కూడినదే అయినా మీకు ఇంత కవిత్వ స్ఫూర్తి కలిగించినందుకు ఆశ్చర్యపడుతున్నాను. మీకు అలవడిన సాంప్రదాయిక సాహిత్య శిల్ప మర్మం మీరు ప్రయోగించిన మన జిల్లా మాండలికాలు నన్ను పట్టిపట్టి చదివిస్తున్నాయి. ఒకవంక మీరు నేర్చిన ప్రాచీన పద్య ఫణితికి వేరొకవంక మీ శక్తికీ, అభిరక్తికీ, ప్రతిబింబంగా ఈ కావ్యం నిలుస్తుంది. మ.న జిల్లాలో ఇంత మంచి కవి ఉన్నాడని నా సంతోషం, సంతృప్తి.

***– డా॥ ముకురాల రామారెడ్డి. తేది: 8-6-1983***

శ్రీమత్ప్రతాపగిరి ఖండం చదివాను. అంతకుముందు తాము వెలువరించిన గ్రంథాలన్నీ చూచాను. రానురాను మీ కవిత చక్కని సారళ్యాన్ని పుంజుకొన్నది. చిత్రకవితపై ఉన్న మీ మక్కువ బంధకవిత్వంలో గమనించాను. సహృదయునిగా సాహితీ బంధువుగా ఆనందించాను. జాతీయాలు, మాండలిక పద ప్రయోగాలు



బాగున్నాయి. కొన్ని పాత్రలతో మాట్లాడించి పాలమూరు యాసను గ్రంథస్తం చేస్తే బాగుంటుందనుకుంటున్నాను. ముందు ముందు రాసే కావ్యాల్లో ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

***– డా॥ కె.వి.సుందరాచార్యులు, హైదరాబాదు. తేది: 17-6-1983***

పుస్తకమునొకపరి ఆసాంతము చూచితిని. షష్ఠ్యంతములలోను ప్రతి ఆశ్వాసాంతమునను, చిత్ర కవిత్వమును వెలయించితిరి. మీరు ఆధునికులైనను కావ్యరచన ప్రాచీన పద్ధతిని జ్ఞప్తికి దెచ్చుచున్నది.

అభిప్రాయమును మొదట వెలిబుచ్చిరో లేదో కాని ఒక ఏత్వముల పద్యము రచింపబడినది. ఇంక పరిశీలించిన దాగిన మణులు బయట పడగలవు.

ఆశ్వాసాంత బంధము సార్థకయై యుండిన భావము నినుమడింపజేయును. గిరిబంధము, శివలింగ బంధము సార్థకములైనవి. మిగిలినవంతగా సరిపడుట లేదు. గౌళికా బంధము ప్రయోజనమేమిటో బోధపడదు.

***– డా॥ జి. ధర్మేశ్వరరావు, లెక్చరర్, అమరావతి. తేది: 16-8-1983***

మీ కావ్యం పూర్తిగా రెండుసార్లు చదివాను. మీ ప్రతిభ అప్రతిమానము. మీ పద్యాలలో ఎన్నో సొగసులను చూచాను. ముగ్ధుడనయ్యాను. వైచిత్య సృజనం విదగ్ధులైన కవులకు సాధ్యమవుతుంది. చిత్రచ్ఛాయా మనోహరమైనది మీ రచన. కవిత మనుష్యుని హృదయంలాగా చాలా పురాతనమైనది. దానిని గూర్చి చెప్పటం ఎవరికీ సాధ్యం గాదు. హృదయమెరిగి ఆనందించవలసిందే. అందుకే తమను ఆత్మీయునిగా చేసుకొన్నాను. తెలుగు వ్యాకరణ దోషాలు తృటి మాత్రాలు. మీ ప్రతిభాశక్తి వాటిని పరాస్తం చేసింది.

***– ఉత్పల. తేది: 30-8-1983***

మీ కృతులలో ప్రతాపగిరి చదివినాను. నావరకు నాకు తోచినది మిగత కవిత్వములన్నియునొక యెత్తు అవియొక యెత్తు. అంతటి యుత్తమమైన రచన.

ఒక్కొక్క పద్యము జాతిరత్నాలు. అందమైన గాథ. మాతృఋణము తీర్చినది తాము అదే విధముగ వాసుదాసుగారు కౌసల్యా పరిణయము వారి అమ్మగారే కథ చెప్పినట్లు వ్రాశారు. ప్రౌఢ కావ్యం.

***– విద్వాన్ కె. రామానుజాచార్యులు. తేది: 30-8-1983***

మీ కవితను గురించి పలికే అర్హత నాకులేదు. కానీ చదివి సంతసింపగలను. మీ ప్రౌఢ కవిత పూర్వకవులను తలపింప జేయుచున్నది. మీరు బహుగ్రంథకర్తలు. గర్వించదగిన విషయం. మీ పుస్తకం నాకన్నా మావారు శ్రద్ధగా చదువుచున్నారు.

***– సోదరి చోడవరపు సత్యవతీదేవి. తేది: 23-10-1983***

ప్రాచీన ప్రబంధయుగమునకు సంబంధించిన మీ కవితా ప్రబంధము ఆర్వాచీన మా బోంట్ల కర్థమగుట కష్టతరము. పీఠికలు కొంతవరకు చూచితిని. విద్వానేవ విజానాతియను నానుడి సార్థకత మనకు తప్పదు. మీ పరిశోధనాత్మక చరిత్ర కథనము ప్రబంధములో బంధించుట అనన్య సామాన్యము. అందు గూర్చి మీరు అవతార పురుషులనుట నిక్కము. ఈ కపిలవాయి కవి ఆర్వాచీనుడైనను లింగమూర్తి మాత్రము ప్రాచీనమేయని యీ ప్రబంధము నిరూపించుచున్నది.

***– కాసోజు లక్ష్మణాచార్యులు, దుబ్బాక. తేది: 3-2-1984***

ఈ గ్రంథాన్ని సంప్రదాయ ఛందస్సులో రచించి ఆ ఛందస్సులో వ్రాయబడిన గ్రంథాల సంప్రదాయాన్ని ఇందులో పాటించకపోవటం ఒక లోటుగా నాకనిపిస్తుంది. మొదట శ్రీకారంతో ప్రారంభమైన ఈ కావ్యం ఇతర ఆశ్వాసాదులలో దాన్ని నిలుపకపోవటం సమంజసంగా లేదు.

ఇక గ్రంథాది నుండి వస్తే పూర్వకవి స్తుతి అద్భుతంగా సాగింది. శేషుని స్తుతిలో చకుని చెప్పటంలో ఆంతర్యం బోధపడలేదు. షష్ఠ్యంతాలలో చిత్ర కవిత ఆశ్వాసాంతాలలో బంధ కవిత ఆసక్తికరంగా ఉన్నాయి.

***– సూర్యదేవర రవికుమార్, వెటర్నరీ ఆఫీసర్. తేది: 9-3-1984***



మాతృభక్తులు కావున మంచి కవిత. శ్రీధరమూర్తిగారు, శ్రీ వి.వి.ఎల్. నరసింహారావు గారు, బుచ్చారెడ్డి, కులశేఖరరావు, వెంకటరావు గారలు మీ కావ్యము చక్కగా వివరించినారు. సంస్కృత కవుల పొగడ్త బాగుగానున్నది. మీ స్వభావోక్తులు బాగుగా నచ్చినవి.

మీ విశిష్టత– అడవి వర్ణనలందు ఎండాకాల వానకాలముల వర్ణనలందు రత్నశాస్త్రం, జ్యోతిశ్శాస్త్ర పరిచయములందు, చివర చెప్పిన వేదాంతమందు, తమరు చెప్పిన అమరావతి ఆత్మకథ అన్నిటికంటె మిన్న. మీరు చరిత్రను కడుసొగసుగా శాశ్వతముగా చిత్రించితిరి.

***– రాచగుండ్ల చెంచలరావు. తేది: 22-3-1984***

శ్రీమత్ప్రతాపగిరి ఖండము రచన ఎంతో బాగుగనున్నది. తెలుగుదనముట్టిపడే అట్లు వ్రాసినారు. ఆధునిక సాహిత్యమును గూర్చి వారి అభిప్రాయముగూడ సముచితమైనది. పఫబభలకు బిందుపూర్వకముగా మాత్రమే మకారముతో యతి చెల్లును. కాని ఈ గ్రంథములో చాలాచోట్ల బిందుపూర్వ రహితమైన ప బ లకు మకారముతో యతి చెల్లించితిరి. ఇది పొరపాటున జరిగినదో లేక బుద్ధిపూర్వకముగా చేసిరో తెలియదు. దోషములలో యతి దోషము చాలా ప్రధానమైనదిగదా.

***– కె. నాగభూషణం, జడ్.పి.హెచ్.ఎస్., ముపర్ల. తేది: 22-1-1985***

మీ ప్రతాపగిరి ఖండము ఒక చారిత్రాత్మక గ్రంథము. శ్రీ దుబ్బాక రాజశేఖర శతావధానిగారు వ్రాసిన మహారాణా ప్రతాప మరియు గడియారం వారు వ్రాసిన శివ భారతము మరియు శ్రీ దంగేటి అప్పారావు గుప్తగారు వ్రాసిన సామ్రాట్ పృథ్వీరాజ్ కూడా చారిత్రాత్మక ప్రబంధాలే. వాటికి ఇది ఏమాత్రము తీసిపోక ఎన్నో పట్టులందు వాటిని అతిక్రమించినట్లుగా తోచుచున్నది. ఆశ్వాసాంతములందు వ్రాసిన బంధ కవిత్వము ప్రశస్తముగానున్నది. చేయి తిరిగిన సిద్ధ కవులు మాత్రమే ఇటువంటి ఆహ్లాదకరమైన రచనలు సాగించగలరు.

***– ముప్పిడి సత్యనారాయణ మూర్తి, విజయనగరం. తేది: 7-2-1985***

శ్రీమత్ప్రతాపగిరి ఖండమునకొన్ని పద్యములచ్చటచ్చట చదివితిని. సంప్రదాయ ఛందోబద్ధ కవితయేగాక చిత్రకవితకు ఆశ్వాసాంత పద్యములలో శైల శంఖ ధనుర్లతికాది బంధములలో లలితముగా మనోహరముగా కన్పించినది. షష్ఠాశ్వాంతమున శివలింగ బంధము భక్తాళి సౌరభేయి కామదాయియే.

***– అగస్త్యరాజు సర్వేశ్వరరావు,*** M.A. B.Ed., ***అద్దంకి. తేది: 1-12-1986***

ప్రతాపగిరి ఖండం చాలా బాగుంది. అమరావతి ఆత్మకథ చేర్చటం ఎంతో ఆలోచనతో కూడిన పని. నాకు చాలా నచ్చింది ఈ పుస్తకం.

***– జంపని. తేది: 28-1-1987***

మీరు పంపించిన శ్రీమత్ప్రతాపగిరి ఖండము, దుర్గాభర్గ శతకములు, ఆర్య శతకము అందాయి. మూడింటిని అక్కడక్కడా చూశాను. ఒకటే గ్రంథాన్ని తుదివరకూ చదివే ఉత్తమ గుణాన్ని నా ఉత్కంఠ గొంతు నొక్కింది. అందువల్ల ఇక్కడ కొంతా అక్కడ కొంతా చొప్పున చూశాను. ఒక సమర్ధ సమర్థ్వ కవిని ఇంతవరకు ఎరుగని దోషం నుంచి నన్ను మీరు విముక్తుణ్ణి చేశారు. అందుకు నా కృతజ్ఞతలు. ఈమధ్య పేలపిండి తినటానికి అలవాటుపడ్డ నోరు, జీర్ణకోశమూ కావడంవల్ల మినప సున్ని తినాలంటే ఎంత ఆపేక్ష ఉన్నా కొంత సమయం పడుతుంది.

***– స్ఫూర్తి శ్రీ. తేది: 17-6-1989***

శ్రీమత్ప్రతాపగిరి ఖండమును ఇతిశ్రీగా సాంతంగా చదివి ఆనందించితిని. ప్రముఖుల అభిప్రాయములను, అందు నిర్మొగమాటంగా వ్రాయబడిన వాక్యములను చదివితిని. బుచ్చారెడ్డిగారు వారి అభిప్రాయం పునఃపునః చదివి సంతోషించితిని. నిడుదవోలు వెంకట్రావుగారి యశస్తిలకం రెండుసార్లు చదివితిని. మిగతా అభిప్రాయములు వారు ప్రశంసించిన విషయము వాస్తవమేగాని స్తవం కానేరవు. ముఖ్యంగా అమరావతి చెప్పిన ఆత్మకథ ప్రశంసనీయము. 101వ పేజీలో 46వ పద్యం నాలుగు అక్షరముల ప్రాస సీస పద్యం పునఃపునః చదివితిని. 67 పేజి 59వ



పద్యం "గెట్టెక్కితిన్" చాలాబాగుంది. 111 పేజి పద్యాలు ఆధ్యాత్మికం బాగున్నవి. XXXIII పేజీలో 18వ పంక్తినుంచి వ్రాయబడిన పంక్తులు బాగున్నవి. మాతృకథను దీర్చిన మాన్యుడతడు.

***– కవితా శర్మ, అవనిగడ్డ. తేది: 7-10-1988***

మీ తండ్రిగారి పుస్తకాలు అందినవి. ప్రతి పుటలోను పండితుని పుష్టి కవి భావం అచ్చుపడి ఉన్నాయి. శివభారతానికి ఉపోద్ఘాతం వ్రాస్తూ శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు మహాకావ్యాల కాలం గడిచిపోయిందనుకునే కాలంలో ఈ మహాకావ్యం వచ్చిందని అన్నారు. అలాగే శ్రీ లింగమూర్తిగారి కావ్యం వెలిసింది. పాండురంగ మహత్యం వగైరాలలా కేవలం స్థలమేగాక స్థల చరిత్ర గూడా ఇందు ప్రకాశిస్తుంది. ఈలాటివి అరుదే.

***– కృష్ణారావు. తేది: 26-10-1990***

అది కేవలం అమరాబాదు పీఠభూమి మాత్రమేగాక ఒక విజ్ఞాన కోశం. అందులో లేని వస్తువులేదు. శాస్త్రీయ, వైదిక, పౌరాణిక, సంగీత, సాహిత్య, చారిత్రక, వైజ్ఞానిక మరింకెన్నో విషయాలలో విశేషింపదగిన బృహత్పీఠిక అని నాకనిపించింది. ఇట్లాంటి విస్తృత విషయ నిర్భరమైన పీఠిక మీరే వ్రాయగలరు. ఇతరుల కసాధ్యమను కుంటున్నాను.

***– బూర్గుల రంగనాథరావు. తేది: 17-9-2003***

తమరు సాదరంగా పంపిన శ్రీమత్ప్రతాపగిరి ఖండం నన్ను గ్రంథాంతంలోని విషయ పరిశీలనకై ఉత్సాహము గొల్పినది. ఈ కాలంలో ఇటువంటి సంప్రదాయ చారిత్రక దృష్టి దేశ్య శబ్దార్థముల అవలోకన గలిగిన సత్కవులు మాత్రమే యిట్టి ప్రయత్నంలో సఫలమందగలరు. విచారించి చూడ ఒక్కొక్క ఉన్నతమైన ఆవిష్కరణకు బహుశా జనని ప్రేరణలు ప్రోత్సాహములు స్ఫూర్తిదాయకమై ఉంటవి. అట్టి జననికి నా వందనములు.

***– ఎ.వి. బ్రహ్మేంద్రరావు. తేది: 26-3-2004***

శ్రీమత్ ప్రతాపగిరి ఖండము మీ కవితా పటిమను సంపూర్ణముగా ఆవిష్కరించినది. పరిశోధన, కవిత్వం. ఇంత నిర్దుష్టంగా, వైదుశ్య సంపన్నంగా చేసిన వారరుదు.

***– పి. లక్ష్మణమూర్తి. తేది: 15-8-2007***

ప్రబంధ పరిమళం నింపుకున్న గ్రంథం. చరిత్రను పద్యవేదికపై నిలిపే సందర్భంలో ఎంతో అప్రమత్తత కావాలి కవికి. కథ అర్థమవుతూనే దాని వెనుక నుండి ఏదో ఆనంద కిరణం ప్రసరించాలి. ఆలోచనామృతం కవిత్వం అదిగో ఆ అమృత రుచిని అందించాలి. ఇది మీ గ్రంథంలో కనిపిస్తున్నది. కావ్యం విశాల మయింది కాబట్టి రేఖా మాత్రంగా ఒకటి రెండు పద్యాలు వివరిస్తున్నాను. రామయ్య విలువతోపాటు కవితా బాల ప్రతిభ కూడ గద్దె నెక్కిన పద్యాన్ని బ్రహ్మదేవుడు కూడ (121) మెచ్చుకుంటాడు.

వర్తమాన కవులపై ఒక విసురుంది. ఆ విసురులో విరిసిన హాస్యం పండింది. వేమనార్యుకంటే పద్యం తార్కాణ. సీసం చిగురులు మధ్య కోకిలై కూసింది. "కుటి వాలకంబులు" పద్యంలో శ్రవణ మాధుర్యం తొణికిసలాడింది. దానిననుసరించి వచ్చిన పద్యం కూడ అంత ధీటుగాను ఉంది. నాకు నచ్చిన పద్యాలు అవతారికలో 28. పద్యకర్తకు అనేది ఒకటి, ఎత్తుగీతి అంత ఎత్తులో నిలిచింది. చివరి రెండు పాదాలు మీ వినయాన్ని నివేదిస్తూనే పైన నిలబెడుతున్నాయి. గొప్ప పద్యం "చింత ముదిరి పులుపు చెలరేగునను" మాటను కవిత్వీకరించిన పోసొబగు ప్రశంసనీయం. షష్ఠాశ్వాసంలో స్వాతి ముత్యమై మురిసింది. "మున్నుటి పైదేలి" పద్యం మొన దేలింది. ఇలా ఎన్నో ఉన్నాయి తళుకులు. కథనం సరేసరి. తలమానికంగా ఉంది.

***– రసరాజు. తేది: 28-4-2009***

శ్రీమత్ప్రతాపగిరిలోని 'తిరిగితి నేను పెక్కులగు" అన్న పద్యం అల్లసాని వానిని గుర్తు చేస్తుంది. "సంసారమొక కంట" అన్న పద్యం శ్రీనాథుని మదిలో నిల్పుతుంది. "పులికి నావులపైన" అన్న పద్యం దృశ్యకావ్యాన్ని కన్నుల ముందు నిలుపుతుంది.



"వారలలోన నుండు నొక" అన్న పద్యం మీ కథాకథన చాతుర్యమునకు మచ్చుతునక. 'కుదురు గుబ్బలపైన' అన్న పద్యం మీ సౌందర్య భావనకు ఉదాహరణ. "చొక్కో మ్రొక్కొ" అన్న పద్యం మీ పాండిత్యమునకు ప్రతీక. కృష్ణకాటకలిట్లు అన్న పద్యం మీరుపమలో దిట్టయని చెబుతుంది. "గట్టెక్కెన్ మెట్టెక్కెన్" అన్న పద్యం మీ చిత్ర కవిత్వ ప్రతిభకు గీటురాయి. "తొలుదొల్త గిరులపై" అన్న పద్యం మీ ప్రకృతి పరిశీలనకు దర్శనం. ఈవిధంగా వ్రాసుకుంటూ పోతే లేఖ దీర్ఘమౌతుందని భీతి.

***– అక్షరమూర్తి కన్నెకంటి ప్రభాకరశాస్త్రి.***

మీ ప్రతాపగిరిఖండమున ప్రతి పద్యమును, ప్రతి అక్షరమును నిశితముగా చదివి ఆనంద రసానుభూతిని పొందినాము. శ్రీనాథుడు, మహాకవి ధూర్జటి కవితా లక్షణములు మీ కవితలో అద్దం పట్టినట్లు నాకు కనిపించినవి. మీరు నిజంగా మహాకవులలోని వారేగాని ఏదో ఏదో పాద పూరణలుగా వ్రాసేవారు మాత్రం గాదు. చక్కని ధార చిక్కని శైలి సెలయేరులా కావ్యంలో ఎక్కడ చూచిన సహృదయులకు కనిపించుచున్నవి. పద్యముల బింకము, గద్యముల పొంకము నిజంగా అభినంద నీయము. కళ్ళెం పట్టినా ఆగని కమనీయ శబ్దధాటి మీ కవితకు మరింత శోభను కూర్చుచున్నది.

రెండుత్పలాలను పంపుచుంటిని. చంద్రునికో నూలుపోగు స్వీకరించి ఆఘ్రాణించండి.

***– వేదగిరి వెంకట నరసింహరాయశర్మ, M.A. B.Ed., హెడ్‌మాష్టర్,***
***జానకమ్మపేట, ప్రకాశం జిల్లా.***

## కంకణ గ్రహణం

మీ కంకణ గ్రహణ కావ్య సంపుటిని రాత్రికి రాత్రి సావధానంగా చదివాను. ఆధునిక ఖగోళశాస్త్ర విషయాలను ఆంగ్ల పరిభాషాపదాలను అవలీలగా కావ్యీకరించి నారు. కంకణ గ్రహణాన్ని చదివి దాని పాండిత్యానికెంతో ముగ్ధుణ్ణి అయ్యాను.

***– వి.వి.ఎల్.నరసింహారావు. తేది: 5-1-1993***

మీరాప్యాయంతో పంపిన కంకణ గ్రహణం అందింది. ప్రౌఢ పరిపాకంలో నడిచిన మీ పద్యాలు శైలిని చవి చూస్తున్నాను. ఇంత వయస్సులో గూడ మీరేదో రూపంలో భాషా సారస్వత సేవలు మానలేదు.

***– ముకురాల రామారెడ్డి. తేది: 16-1-1993***

కంకణ గ్రహణం అందింది. మీరు ఆధునికాంధ్ర కవిత్వ మర్యాదలు తెలిసిన సాంప్రదాయ కవులు. కంకణ గ్రహణము అపూర్వమైనది. సాహిత్యము సమకాలీన పరిస్థితులకు దర్పణము. ఆ స్థితి మీ కావ్యమునందు స్పష్టమైనది. కంకణ గ్రహణము దర్శించిన వారెందరో కాని ఆ విషయము గ్రంథస్థము చేసిన ఖ్యాతి మీకు దక్కినది.

***– గండికోట బ్రహ్మాజీరావు, విశాఖపట్నం. తేది: 22-1-1993***

## కుటుంబ గీత

ఈ విషయమై ఇంత ప్రతిభావంతంగా మహా కావ్యం రచించిన గౌరవం మీ ఒక్కరికే దక్కింది. మీరు బహు విషయ పరిజ్ఞాతలు. మీదు మిక్కిలి కవి కల్పులు. కావ్యం తత్త్వ వాసనలు గుబాళిస్తు పరమ ప్రబోధాత్మకంగా ఉంది.

జాతీయస్థాయిలో ఈ కావ్యం గొప్ప బహుమతి పొందగలదన్న నమ్మకం కుదిరింది నాకు– అస్తు–

***– వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 8-1-1995***

మీ కుటుంబ గీత అందింది. మీరు సాహిత్య సవ్యసాచులు. ఇటు పరిశోధనలోను అటు పరిణత కవితా రచనలోను సిద్ధహస్తులు. ఇది ఆధునిక గీత. మీలోని మౌలిక ఆలోచన కొట్టవచ్చినట్లు కనబడుతున్నది. కొన్ని మాండలికాలు నాకర్థంగాలేదు. చక్కని చిక్కని రచన. ఆధునిక స్పృహ గలిగిన కావ్యం.

***– రామరాజు. తేది: 18-1-1995***



ఇందులో అత్యాధునికమైన భావాలను ఆదరించడం, ఆధునిక యుగపు జాడ్యాలను అభిశంసించడం, భారతీయ తాత్త్విక వేదాంత విషయాలు ఆచరణలో కానిది విస్తరించడం ఉన్నాయి. వైవిధ్యము పరస్పర విరుద్ధంగా కనపడే అంశాలెన్నో వస్తువులో దారాన్ని అంటిపెట్టుకున్న పూలవలె ఇమిడి పోవడం ఆశ్చర్యాన్ని కల్గించింది. ఈ గ్రంథానికి తిరుమల రామచంద్రగారి “అధునాతన గీత” అన్న మున్నుడి బాగా అమరింది.

***వడలి మందేశ్వరరావు. తేది: 20-1-1995***

మీ కుటుంబ గీత చదివి సంతోషించితిని. ఐహిక విషయము నా ముష్మిక రీతిలో ప్రాచీన ఫక్కీలో రచించిన మీ కృతి సుకృతి యనుటలో సందేహంలేదు. దీనిని చంపూ రూపమునగాక నిర్వచనముగ రచించిన బాగుండెడిదని నా యభిప్రాయము. ఉత్తమ రచన చేసి చరితార్థులైన మిమ్ముఁనభినందించుచున్నాను.

***– గడియారం రామకృష్ణ శర్మ. తేది: 3-2-1995***

కుటుంబ నియంత్రణ విషయం భగవద్గీత అంతస్తునకు తీసుకుపోయిన మీరు కవులా, ఆత్మద్రుష్టులా తెలుసుకోవల్సి ఉన్నది.

***– రాచగుండ్ల చంచలరావు. తేది: 4-2-1995***

మీరు పంపిన కుటుంబగీత అందినది. కథా భూమిక నేర్పరచి అధ్యాయము లతో గీతా స్వామ్యమును సాధించి గ్రంథమునకు ఉంచి ఉదారత కలిగించితిరి. కుటుంబ నియంత్రణ పద్యములను పెక్కురు వ్రాసిరిగాని ఎవరునూ మీవలె శాశ్వతత్వమును చేకూర్చు మార్గము నవలంభించువారు లేరని విశ్వసింతును.

నేను కూడా కుటుంబ నియంత్రణ శీర్షికకు చాలా సంభాషణాత్మకమైన పద్యాలు రాసితిని కాని అందు మొట్టమొదటిది శిశుగీత అందువలన 150–160 పద్యాల వరకుగల ఆ గ్రంథమునకు శిశుగీత అని పెరుపెట్టితిని. అముద్రితముగానే ఉన్నది. ఇది ఖండకావ్యముల సంపుటేగాని మీవలె కథా సూత్రమున గుచ్ఛబడినది కాదు. అందువలన అధ్యాయాది ప్రసక్తి గూడా లేకపోయినది.

***– స్ఫూర్తి శ్రీ. తేది: 9-2-1995***

మీ గ్రంథం కుటుంబగీత అందినది. అధునాతన కాలానికి చాలా ఉపయోగించే కావ్యమిది.

***– ఈమని కమలకుమారి. తేది: 17-2-1995***

కుటుంబ గీత సంతోషంతో అందుకొన్నాను. ఆసాంతం చదివినాను. ఈనాటి యువతీ యువకులు మీ గీతను విని పాటిస్తె ఇంక కావలసిందేమిటి. కావ్య ప్రయోజనం నెరవేరినట్లే. అభినందనలు. మీ విజ్ఞతకు ఫలితంగా ఒక మహా కావ్యం ఆశించవచ్చునా?

***– ఎమ్. కులశేఖర రావు. తేది: 25-2-1995***

నేను హైదరాబాదులో (తండ్రిగారి) అంత్యక్రియలు కర్మకాండ ఇత్యాదులన్ని ముగిసిన తర్వాత ఢిల్లీకి తిరిగి వచ్చి మనశ్శాంతి కోసం శ్రీ భగవద్గీతను అధ్యయనిస్తు కౌతూహలాధ్యాయిగారి, మీ నాన్నగారి కృతినీ సాకల్యంగా అనుసంధించుకొన్నాను. గ్రంథ విషయ స్వీకరణలోని గభీరిమ, చమత్కృతిలోని విశేషం, ఆధ్యాయ నామ ధేయాల నవార్థ కల్పన, సంప్రదాయ శిల్పంలోనే అభ్యుదయ భావుకత ఎంతో ముచ్చట గొలిపాయి. ఇటువంటి అపూర్వమైన కృతి రత్నాన్ని ఆంధ్రభారతికి శిరోభూషణంగా అలంకరించిన ధన్యజీవులు శ్రీ మీనాన్నగారిని దీనిని నేత్రపర్వంగా అచ్చువేసిన మిమ్ములీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

***– డా॥ ఎల్లూరి మురళీధరరావు. 14-4-1995***

కుటుంబ గీత అందింది. సాంఘికమైన కుటుంబ నియంత్రణ విషయాన్ని భగవద్గీత స్థాయికెత్తి కథను అద్భుతంగా మలచిన మీ ప్రతిభకు జోహార్లు–

కుటుంబ గీత చాలా ఉపయోగకరంగానే గాక సంవాద పద్ధతి ఉత్కంఠ భరితంగాను రచనలోని ధారాశుద్ధి నన్ను ముగ్ధున్ని చేసినది. భావాలు కూడా వినూత్నంగా హాస్యభరితంగా ఉన్నా సమాజంపై కొరడా దెబ్బలు బాగానే పడినవి.

***– బూర్గుల రంగారావు. తేది: 25-11- 1996***



# శ్రీమద్భాగవత మహాత్మ్యము

భాగవత మహాత్మ్యములోని మీ 'సందర్శనము' హృద్యము. మీ సంపాదకత్వమున గ్రంథము వెలువడుట ముదావహము. అపూర్వ గ్రంథ ముద్రణము మూలమున మీ సదనము సార్థవంతమైనది.

***– తీర్థం శ్రీధరమూర్తి. తేది: 8-2-1982***

మీరు సౌహార్ధముతో పంపిన శ్రీమద్భాగవత మహాత్మ్యమును చదివి మిగుల తనిసితిని. మ.రా.రాజశ్రీ మా నాయనగారు సైతము చదివి ఆనందించినారు. మీరు ప్రకటించిన ఈ పుస్తకము వరంగల్లులో సాహిత్య అకాడమీ వారి పుస్తకముల ప్రదర్శనలో సైతము దర్శనమిచ్చి నన్నీ ఉత్తరము వ్రాయమని హెచ్చరించినది. (దీనిని వరంగల్లునకు శ్రీ పాండురంగయ్యగారు పంపిరి.)

***– కె.జె.కృష్ణమూర్తి, తిరుపతి. తేది: 24-3-1982***

ఆశ్వాసాంత గద్యలందు కవి భోజనపల్లి అని వ్రాయగా మీరు బోయనపల్లి అన్నారు. సంకీర్తనము, కథాశ్రవణము, సందర్శనము, నీరాజనము, అంక సూచికలలో తమరు తెలిపిన సంగతులు కూలంకుషములే గాక సమగ్రములు, విమర్శనా విలసితములు. ఉత్తమ గ్రంథములు సంస్కరించు మీ పాండిత్య పటిమ ప్రశంసనీయము.

వేంకటాచార్యుల కవిత్వము చక్కనిది. విసుగు పుట్టించని ధారాశుద్ధి కలిగినది. మీ చేతిలో రాయి వజ్రమైనది. మీరు ధన్యులు.

***– రాచగుండ్ల చెంచలరావు. తేది: 22-3-1984***

భాగవత మహాత్మ్యము చక్కని సాంప్రదాయిక కావ్యము. అట్టివి ఈ కాలమున కొలది మాత్రమే కలవు.

***– ప్రతివాది భయంకర వేదాంతాచార్యులు. తేది: 9-4-1986***

## భువన మోహినీ విలాసం

మీ భువన మోహినీ విలాసం నిజంగా భువన మోహినీ విలాసమే. రచనలో పెద్ద పట్టు లేకున్నను సంవిధానం చక్కగా నున్నది. అన్నింటికి మించి మీ భూమిక చాల గొప్పగా నున్నది. పీఠిక వ్రాయడం ఒక కళే. ఈ రంగంలో సిద్ధహస్తులు ఈమణ్ణివారు, చెలమచెర్లవారు. తరువాతి వర్గంలో తమరు, శ్రీరంగాచార్యను చూస్తున్నాను కదా! పీఠిక చదివిన పిదప అసలు పుస్తక మనవసరమనిపించేటట్లున్నది. రమణీయమైన కృషి.

***– కే. రామానుజాచార్యులు. తేది: 1-12-1984***

మీ భువన మోహినీ విలాస మందినది. వీలైనంత వరకు చదివితిని. మీ కవి పరిచయము, కావ్య పరిచయము చాలా ప్రయోజనకరంగా ఉన్నవి. ఎంత శ్రమించితిరో?

29వ పుటలో 11వ పంక్తిలో మహోత్పల మిత్రుడు 14వ సంక్తిలో సరసిజ మిత్రుడు అని యున్నది. సమన్వయం కుదరలేదు.

***– వై.బి.రెడ్డి, నెల్లూరు, ఇందుకూరుపేట. తేది: 30-10-86***

కావ్యమును గూర్చి మీరు వ్రాసిన పరిచయ వాక్యములే ఒక పాఠ్యగ్రంథము. ఎన్నో విశేషాలు వెల్లడించారు. సాహితీ వ్యవసాయంలో తల పండిన కర్షకులు మీరు. వాణి మీ జిహ్వాగ్రమున నిలిచి కావలసినవి పల్కించుకుంటున్నది.

***– సుకవి. తేది: 9-11-1986***

కావ్యానికి అధికమైన పీఠిక వ్రాసి, తెలుగు సాహితీ లోకాన్ని కృతజ్ఞతాబద్ధం చేసినారు. అంతేకాదు, ఇంత మనోహరమైన ద్విపద కావ్యం మీరు వెలయించటం అన్ని విధాలా విశేషమే.

***– ఎమ్. కులశేఖర రావు. తేది: 18-11-1986***



మీరాదరంతో శ్రీ డబ్ల్యు.రంగస్వామి గారిచే పంపిన భువన మోహినీ విలాసము నా చేతి కందినది. మొదటగా మొదలుకొని కావ్యాంత శీర్షికాంతము చదివితిని. కవి కావ్య పరిచయాలతో కవితా విలాసంతో మీరు కావ్యకన్యకాస్తన శల్య పరీక్షచేసి వదిలినారు. "అట్టి మూర్ఖుని నరుడని యనను నేను" అన్న సూక్తి రత్నం ప్రమాణీకరించినారు.

మీ కృషి ప్రశంసించదగినది. "ఇపుడు పాఠశాలకు వెళ్లే వారంతా విద్యావంతులు గానట్టు" అన్న వాక్యమెంతయు సత్యము. దానికి పూర్వజన్మ సంస్కృతి కావలయును. అందుకే "ప్రపేదిరే ప్రాక్తన జన్మవిద్యా" అన్నాడు కాళిదాసు. (సుదీర్ఘ లేఖ)

***– కుంటుమద్ది శేషశర్మ, అనంతపురం. తేది: 24-1-1987***

## సావిత్రి చరిత్ర

సావిత్రిపై వచ్చిన రచనలలోని వివిధ ప్రక్రియలను మీరు సంపూర్ణముగా చూచినట్లున్నది.

మహా పతివ్రత సావిత్రి. ఆమె చరిత్ర చిరస్మరణీయము, నిత్య పఠనీయము. కానీ ఈనాటి స్త్రీలలో ఆలాంటి సాహిత్యపఠనం మృగ్యమై పోయినది. ఉపన్యాసాలలో మాత్రం సావిత్రిలాంటి మహాపతివ్రతల నుదహరించటం తప్ప నిత్య జీవితంలో వారిననుకరించడం లేదనే నా ఉద్దేశం. సరేలెండి. ఇది ఈనాటి సాంఘిక ప్రపంచం.

***– ఫణిదపు ప్రభాకరశర్మ. తేది: 25-7-1987***

సావిత్రి చరిత్రకు మీరు వ్రాసిన పీఠిక (ఆ పేరుతో లేకున్నా) ఒక పరిశోధన పత్రము. సాధారణమై, సుస్పష్టమై, నూత్నాంశ ప్రకాశనమై ప్రతీకా విశ్లేషణతో హృదయంగమంగా ఉన్నది. ఇది సాహితీ ప్రియులందరికీ ముదము చేకూర్చగలదు. ఈ ప్రాంతంలో ఇంతటి కవి ఉన్నాడని లోకానికి మీరు తెలియపరిచిన తీరు సకల పరిశోధక మిత్రులకు ఆదర్శప్రాయంగా ఉన్నది.

ఇక ప్రబంధమును కూడ అచ్చుటచ్చుట చదివినాను. రసవత్ప్రబంధము. కవి పండితుడేకాక రసజ్ఞుడు కూడా. ఇది ఒక విధంగా గేయ కావ్యం. (సువ్వాల) ఛందోనియమ పాలనం, నిబద్ధం కాదు. కానీ మీరన్నట్లు ఇది ఒక క్రొత్త ప్రక్రియ అన్నది పూర్ణ సత్యము.

***– డా॥ వారణాసి వీరనారాయణ శర్మ. తేది: 23-6-1989***

సువ్వాల ప్రబంధాన్ని ప్రకటించి సాహిత్య చరిత్రలో స్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు. ఎంతో సంతోషము.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 11-7-1989***

తాళప్రతిని సంపాదించటం, దాన్ని సావధానంగా పరిశోధించటం సువ్వాల ఛందాన్ని గుర్తించటం మొదలైన పనులన్నీ అసాధారణమైన గొప్ప పనులు. అందరూ చేయలేనివి. మీరు అవలీలగా చేశారు. చేస్తారు. 'తరువోజ'కు 'తరువద' ద్విపదలు పర్యాయాలని నేను అనుకోను.

ప్రగడరాజు చెన్న కృష్ణ కవి అచ్చమైన దేశికవి. సంస్కృత సౌందర్యమూ ఉంది. కథా సంగ్రహంలో మీరు వివరించిన సావిత్రి లౌకికాలౌకిక రహస్యాలు గుర్తుంచుకోదగినవి. అరవింద సావిత్రిననువదించిన శ్రీ శార్వరి తిలకం తిలకాయమానంగా ఉంది. సావిత్రిపై వచ్చిన రచనల పట్టిక ఎంతో ప్రయోజనకారి. మీ చూపు కేవలం కవి చూపుగాక పరిశోధకుని చూపు కూడా కావటం గొప్ప సంగతి. వ్యాసుని సావిత్రి ప్రసక్తి చాలా సముచితంగా ఉంది. అశ్వపతి కూతురునకు బుద్ధులు చెప్పిన ఘట్టం, ఫలశ్రుతి, మొదలైన సందర్భాలు చెన్నకృష్ణకవి కవిత్వపు చెన్నుల చిన్నెలను పట్టి యిస్తున్నవి.

***– డా॥ వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 5-8-1989***



మీరిచ్చిన సావిత్రి చరిత్ర చదివాను. ఈ గ్రంథం ఉద్ధరించటం ముదావహం. మీరు కూర్చిన భూమిక విపులంగాను, ప్రయోజనాత్మకంగాను ఉంది.

***– గంటి శ్రీరామమూర్తి, అనకాపల్లి. తేది: 11-8-1989***

సావిత్రి చరిత్రమును శిరోధార్యముగా స్వీకరించి చదివినాను. కొంగ్రొత్త విషయములు తెలుసుకున్నాను. సావిత్రి చరిత్రలో సువ్వాల ప్రబంధం అన్న వాక్యం చిత్రంగా అనిపించింది. మొట్టమొదటిసారిగా 'సువ్వి' అన్న పదం దంపుల వాళ్ళు దంపే అపుడు ఊతపదంగా వాడుతూ ఉండడం అందరకు తెలిసిందే. (ఇంకా వివరం చాల ఉంది.)

***– వేదుల మీనాక్షీదేవి. తేది: 18-8-1989***

మీ సావిత్రి పరిశీలన చేసినాను. చాల మంచి కృషి యిది. దీనిని వెలికి తీసిన రామచంద్రరావు గారి కుమారీ తిలకమును రంగారావుగారు ముద్రాపకులయిన మీ యొక్క వివరములు చాల విశిష్టమైనవి.

***– ముసునూరు. తేది: 4-6-1990***

# సంకీర్తనలు

## లక్ష్మీపుర నరహరి కీర్తనలు

12వ కీర్తన స్వామి లీలలకు వేదికగా నిలబడింది. ఈ కీర్తనలంత బాగుగాను నిలచింది. లక్ష్మీపురాన్ని అహోబలంగా భావించిన కీర్తన(30) లింగమూర్తిగారి పుర భక్తికి ప్రతీకగా కనిపిస్తుంది. "ఏది వెలుగో" 71వ కీర్తన చూపించింది. గొప్ప కీర్తన. ఇలా ఎన్నో నన్ను అలరించాయి.

**– *రసరాజు, తణుకు. తేదీ: 28-8-2006***

వానిపైనున్న సింగము సింగి దంపతుల చిత్రములు ప్రశాంత తనమున నన్నాకర్షించినవి. కీర్తనలలో ఎక్కువ భాగము నరసింహ స్వామివే. దశావతార కీర్తనలు తాము దర్శించిన ఆ మూర్తుల కీర్తనలలో స్థానిక భావ సూచికలున్నవి. మన పూర్వుల వేదాంత కీర్తనలను, అన్నమయ్య కీర్తనలు తలంపునకు తెచ్చినవి.

**– *'లలిత కళానిధి' మైనంపాటి వేంకట సుబ్రహ్మణ్యం. తేదీ: 15-8-2007***

## ఇంద్రేశ్వర చరిత్ర

జ్యోతిర్లింగ స్తుతిలో పరమేశ్వరుడు నాట్యమూర్తి కావలసిందే. జిడ్డు లేకుండా చక్రం తిప్పిన రెడ్డి ప్రభువుల ఈ పద్యంలో (42) చిరంజీవులై కనిపించారు. వీడాడని విజయం వరించదని చెప్పిన పద్యం గుర్తుండిపోతుంది. కథా ప్రారంభంలో "ఆపురి పట్టభద్రుడు" ప్రాచీన పద్యసౌందర్యాన్ని దిద్దుకున్నాడు. "పూర్ణ శశిబింబమువై విచ్చిన జలజంబులు" (53 పుట 4వ పద్యం) భావోన్నతికి పట్టంకట్టాయి. కవీంద్ర చాపం గగన విహారం చేసింది. కేశవస్తుతి, నవాంజనేయ స్తుతి అలరించాయి. భాష్య పూరాక్షి ప్రభుడగుచు బాగా అన్నారు.

**– *రసరాజు. తేదీ: 28-4-2009***



ఈ రచన మీకు మంచి పుట్టున్న వయస్సులో కూర్చినది కావచ్చు. నేటికి బయలు పడింది. ఇట్టివింకా ఎన్ని ఉన్నవో మీ కవిత్వాల కవిలె బుట్టలో చూపించండి మహాత్మా !

**– *'లలిత కళానిధి' మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం***

## గేయ ఖండికలు

సంక్రాంతి శుభాభివందనలతో బహూకరించిన గేయ ఖండికలు ఇటీవలనే అందినవి. కవితా ఖండికల్ని సావధానంగా చదువుకొని ఎడనెడ పాడుకొని ఎంతో ఆనందించాను. పాలమూరు గేయంతో ప్రారంభమైన గేయాలు రాగతాళబద్ధమై శారదాదేవి సంగీత సాహిత్యముల పాలిండ్లజోడై సహృదయులను పారవశ్యంలో ముంచెత్తగలవు. దుందుబీ తీరం రాగ మాలిక గేయం ఇందుకు నిదర్శనం.

సౌధశేఖరం– ద్విపద పాల్కురికి సోమనాథుడిని గుర్తుచేసింది. ఊయల మంచం – సంవాదరూప కథా గేయం శ్రోతలను గూడ హాయిగా ఊయలలో పరుండబెట్టి ఊపుతుంది. మనసు పండిన మహాకవివరేణ్యులు మీకు పునఃపునః ప్రణామములు.

ఈ గ్రంథ ముద్రణకు భద్రకంకణులై సహాయపడిన మహామహులను కూడా అంతగా అభినందిస్తున్నాను. గ్రంథ ముద్రాపకులు రాఘవేంద్ర గ్రాఫిక్స్, విద్యానగర్, హైద్రాబాద్ వారు గూడా అభినందనీయులే.

**– *వి.వి.ఎల్. నరసింహారావు. తేదీ: 2-2- 2011***

మీ గేయ ఖండికలలో సౌధశేఖరం, జీవిత చక్రాలు నన్ను బాగా ఆకర్షించాయి. తిరిగి పుట్టినను, పుట్టకయున్న మరణంబన్నది విహదావస్థ అని ఎంతబాగా చెప్పారు.

**– *సూర్యదేవర రవికుమార్. తేదీ: 1-7-2011***

## అచలానందం

చేపూరి పెద్ద లక్ష్మయాచార్య విరచితం. ఇది ఆత్మరామాయణ సహితం కావటం విశేషం. ఇందలి పాత్రలు స్థలాలు ధ్వన్యాత్మకంగా కొనసాగి ఆత్మరామాయణ నామాన్ని సార్థకం చేశాయి. ఆత్మరామాయణము వినరమ్మ అంతరార్థము చెప్పెదనని

ప్రారంభించి రామాయణాంతరార్థాన్ని వాచ్యం చేయటం అభినందనీయమే.

అద్వైతం- అచలం అనే శీర్షికలో వివరించిన అంశములన్ని అచలానంద తత్త్వ నిరూపకంగానే ఉన్నాయి. చేపూరి ఎల్లయాచారి

మజ్జనక గురునకు మరి మరి మ్రొక్కి

వరలక్ష్మయాఖ్యుండ గురు సేవకుండ-అచల భావంబునే నరసినవాడ.

అని చెప్పిన రీతిగా అచల భావము పతితలకు కరతలామలకము చేయగలిగి నాడు లక్ష్మయగారు.

సాంఖ్యము, తారకము, అమనస్కము అభ్యసించిన తరువాత తురీయమునందు నిల్చిన స్థితియే అచలము. అది అమృతము. అచ్యుతము. ఇట్టి తురీయ స్థితియందే అచల పరిపూర్ణతత్వము అనుభూతమౌతుంది. మనస్సు విషయ వాంఛచే బంధ లగ్నమౌతుంది. సవిషయం మనోబంధాల విషయముత్తమైతే మోక్షసిద్ధి. నిర్విషయం ముక్తయే భవతి. ఇదే అమనస్కస్థితి. సహజామనస్కం శీర్షిక క్రింద లక్ష్మయాచార్యులీ విషయం విశదీకరించారు.

"మాయ సంసారంబు మరి చేయుచున్న- అచలవేత్తలకది అంటదెప్పటికి

కల వంటిదని తను గాంచినందులకు నచలంబు సహజా మనస్కయోగంబు"

అవనిలో ఒక్కటేనని తెల్పినాడు. అమరాబాదు నివాసి, ఆర్య సన్నుతుడు. చేపూరు లక్ష్మయ్య చెప్పే ఈ కృతిని ఇంత స్పష్టంగా చెప్పిన శ్రీలక్ష్మయాఖ్య కవి ధన్యుడు.

***- వి.వి.యల్.నరసింహారావు. తేది: 28-9-2010***

చేపూరు లక్ష్మయ్యగారి అచలానందంకు మీరు వ్రాసిన వివరణలో నీటి సీసాలతో అచల తత్త్వాన్ని చక్కగా విప్పిచెప్పారు. వెంకటరాజుగారనే ఒక భట్రాజుగారు అచల శతక రత్నావళి అని వ్రాస్తే దాన్ని మా ముత్తాతగారు 1920 ప్రాంతంలో అచ్చువేయించారు. ఈ రచన చదువుతుంటే నాకది గుర్తుకు తట్టింది.

***- సూర్యదేవర రవికుమార్. తేది: 1-7-2011***



## ధీరజన మనో విరాజితం

పార్శిలు తీయగానే మొదట తెనాలి రామలింగని ధీరజన మనోవిరాజితము దర్శనమిచ్చింది. నేను ఎప్పటినుండో దీనిని గురించి వినటం జరిగిందిగాని దీనిని చూడటం చదువటం జరుగలేదు. మీవలన నాకాభాగ్యం కలిగినది. దానిని చదువవలెననే కోరిక తీరింది. ప్రచురణకర్తలకు మీకు నా ధన్యవాదములు.

తెనాలి రామలింగమని పేరుగల కవులలో ఇతడు మూడవ వ్యక్తి. ఈ గ్రంథము చదివిన తరువాత నాకు తోచినదేమిటంటె ఈతడొక సామాన్యకవి. పేరు బలం చేత బ్రతికిఉన్నాడు అని.

***- సూర్యదేవర. 29-5-2001***

## అచల తత్త్వాలు

మీరు పరిష్కరించిన చేపూరు పెద్ద లక్ష్మయ్యగారి అచల తత్త్వాలు అచల సిద్ధాంతానికెత్తిన అపూర్వ పతాక గ్రంథానికి మీ పీఠిక ఎంతో వివరణను అందిస్తున్నది. మీరేది చేసినా సమగ్ర సుందరంగానే ఉంటుందిగదా! తత్త్వాలు పరమయోగ్యంగా ఉన్నాయి. తాళ నిర్దేశమె కాక రాగ నిర్దేశం కూడా చేస్తే ఇంకా బాగుండేది. సరే అది గాయకులకు వదిలేద్దాం. ఉర్దూ తెలుగు తత్వరచన విశిష్టంగా ఉంది. వానిగా శ్రీ అమర బాద్పురిని లక్ష్మయ్య కవిత వ్రాసినాడని ఎవ్వరు నేరమెన్నరు. వీర గురుని కాలజ్ఞానవచనాలు స్మరణకు వస్తూనే ఉన్నాయి. గురుస్తుతి గాయత్రీ మంత్రార్థం (థీంస్లాన్) అన్ని మహానందం కలిగించాయి.

***- వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 6-4-2005***

## మహాక్షేత్రం మామిళ్ళపల్లి

మీరు నా పిహెచ్.డి సంగతి 'మహాక్షేత్రము మామిళ్ళపల్లి' అను గ్రంథంలో నుల్లేఖించి నాకు పంపుట నా మహాభాగ్యము. ఇది మీ సహృదయ సౌహార్ధమునకు

తార్కాణము. మీ గ్రంథము నా మూలాంతము చదివితిని. కొనియాడదగినది. కొత్త విషయములను తెలిసికొంటిని.

**– డా॥ వి.ఎ. కుమారస్వామి. తేది: 27-7-1981**

మీరు మంచి పరిశోధన చేసి చక్కని గ్రంథం వ్రాసినారు. ఏ క్షేత్రమును గూర్చియు ఇన్ని వివరములతో ఎవరును వ్రాసినట్లు లేదు. మీ కృషికి నా అభినందనలు.

**– కొండూరు వీర రాఘవాచార్యులు. తేది: 6-5-1981**

మహాక్షేత్రము మామిళ్ళపల్లిలో మీరు చెప్పిన చారిత్రక సారస్వతాది విషయములు, శిల్పశాస్త్ర రహస్యములు మున్నగు ఎన్నో విశేషములు నన్ను మిక్కిలి ఆకట్టుకొన్నవి. **– జె. కృష్ణమూర్తి, తిరుపతి. తేది: 16-12-1981**

## పాలమూరు జిల్లా దేవాలయాలు

పరిశోధనలయందు అందునా ముఖ్యము దేవాలయ పుట్టు పూర్వోత్తరాలు మహబూబ్‌నగర్ జిల్లాయందలివి, అతి శ్రద్ధతో ఓపికతో సంగ్రహించి వాటిని అర్థం చేసికొని చదువరులకు ఆనందం కలిగించేలాగ వ్రాయటం చాలా ముదావహమైన విషయము. దేవాలయాలందు దేవునియందు, భక్తి సన్నగిల్లిన ఈ రోజులలో తిరిగి మీ ద్వారా ప్రజలకు భక్తి ప్రబోధం ఈ గ్రంథం ద్వారా ఆలయాభిముఖములకు నమస్కరించుట ఉత్సాహాన్ని ఆనందాన్ని కలిగించింది. తద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొనివచ్చుటకు మీ గ్రంథరాజమెంతగానో తోడ్పడగలదని వేరుగా చెప్పనక్కర్లేదు. ఈ కృషిలో మీకు మీరే సాటి.

**– దేవులపల్లి మృత్యుంజయ శ్రీరామ సుబ్బరాయశర్మ, గణపవరం.**
**తేది: 6-7-1981**



## క్షేపాల గంగోత్రి

మీ క్షేపాల గంగోత్రి ఒక్క గుక్కలో చదివినాను. అనేక విషయాలు తెలియనివి తెలియచెప్పుచు ఒక మహా వంశచరిత్ర లోకానికి తెలియజేసినారు. అసలు చరిత్ర గ్రంథ సృష్టే చాల శ్రమ. ఎందరినో విచారించాలి. అన్నియు కూర్చి ముద్రణ కావాలి. ఇవన్ని సమకూడినవి.

**– కె. రామానుజాచార్యులు. తేది: 25-4-1989**

క్షేపాల గంగోత్రి మీ పరిశోధన దక్షతకూ, స్థల పురాణ వివేకానికి పరమ నిదర్శనంగా ఉన్నది. ఇది మీరు మాత్రమే వ్రాయగలిగిన విశిష్ట గ్రంథం.

**– డా॥ వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 2-5-1989**

మీరు ఆదరంతో పంపిన క్షేపాల గంగోత్రి అందినది. నాకిష్టమైన మంచి పని చేసినారు. అభినందనలు.

**– డా॥ బి. రామరాజు. తేది: 3-5-1989**

మీ క్షేపాల గంగోత్రి చదివాను. రచన ఆసక్తికరంగా సాగింది. ఆపై సబ్జెక్టు మీద ఆమాత్రం ఆసక్తికరంగా వ్రాయటం విశేషం.

**– సూర్యదేవర రవికుమార్. తేది: 11-7-1989**

తాము పంపిన క్షేపాల గంగోత్రి పుస్తకాన్ని పూర్తిగా చదివాను. ప్రముఖ రెడ్డి వంశీయుల చరిత్ర మీరెంతో శ్రమకోర్చి ఈ రచన పూర్తిచేసినారు. సంతోషం. (తూము వారి కథలలో ముసలమ్మ మరణం తప్పుగా చెప్పబడినట్లు తెలిపినారు)

**– జానమద్ది హనుమచ్ఛాస్త్రి. తేది: 24-7-1989**

## నిదర్శనాలు

ఇది కిశోరబాబు ఆత్మ స్మృతి చిహ్నంగా వెలువడటం విశేషం. కిశోర్‌బాబు జ్ఞాపకం నన్నే సంతప్తుణ్ణి చేస్తుంది. కన్నవారు మీరెంత సంతప్తులౌతారో! అయినా గుండె చిక్కబట్టుకొని నిదర్శనాలు పఠితుల కందించారు. గురు ప్రస్తావనలో మొదలుపెట్టి యుగధర్మాలు, విశ్వరూపం, సృష్టి తత్త్వం లోక వృత్త వివరణంతో ముగించారు. కిశోరుబాబు జీవితకాలంలో చేసిన సత్కార్యాలే ఈ నిదర్శనాలు.

***– వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 23-6-2009***

కిశోరబాబు స్మృతి చిహ్నాలు, నిదర్శనాలు అనుభవాలలోకి వచ్చినవి వ్రాసి యుంటారనుకుంటున్నాను. అలాగాక రత్నాలను మించి రత్నాలను బోలిన వాక్యాలలో అబ్బాయి స్మృతి చిహ్నంగా నిదర్శనాలు అను పుస్తకంలో మీ విజ్ఞాన ఖని నుండి బయటికి తీసిన జ్యోతులను మా కందించారు. నైషధంలో "అధీతి బోధాచరణ ప్రచాక్షణైః" అని నాలుగు దశలను చెప్పినాడు. అయితే పర్వాలేదు మూడు చెప్పి ముగించారు.

మీ వాక్యాలన్నీ చదివి చదివి మననం చేసి ఆనందించవలె మనం సామాన్యుల కొరకు వ్రాస్తున్నాం అంటున్నాం కాని వారు అందుకుంటున్నారా అని సందేహం.

**– వి.ఎ. కుమారస్వామి. తేది: 4-9-2009**

## ఉమా మహేశ్వర చరిత్ర

స్థల పురాణాలు, శాసనాలు ప్రకటించి మీ పాలమూరు జిల్లాలోని మరొక క్షేత్రాన్ని గురించిన సమగ్ర సమాచారాన్ని యిచ్చారు. ఇతర జిల్లాలలో గూడా మీవంటివారుంటే ఎంత బాగుండును అనిపిస్తుంది.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 1-7-2011***



## చంద్రగుండ మఠ చరిత్ర

అందరు అప్పనంగా విశ్లేషించుకుని మననం చేసికొనవలసిన మంచి గ్రంథం– ఇది మీరు మాత్రమే వ్రాయగల చరిత్ర. మార్కండేయ మహామునిని ఎల్లూరి నరసింగ కవిని ప్రస్తావించి చంద్రగుండ మఠచరిత్ర మీరు పరిచయం చేసిన తీరు దేశిక మూర్తుల పరంపర ప్రస్తావన గోపాలపేట సంస్థాన ప్రభువుల వివరం, శ్రీ బసవ లింగయ్య గారి సన్నదుల చంద్రశేఖరయ్యగారి సమాధి, శ్రీ నందీశ్వర స్తోత్రము, గురుస్తుతి కీర్తనలు గ్రంథ గౌరవాన్ని అతి మాత్రంగా పెంచాయి. ద్రవ్యదాతలు సంపాదకులు శ్రీమతి పార్వతమ్మగారు అందరూ అభినందనార్హులే.

***– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 12-3-2003***

# కథలు

## ఉప్పునూతల కథ

మీ ఉప్పునూతల కథ తన్మయత్వంతో చదివాను. చదివినాను అనడంకంటే చదివించింది మీ పుస్తకం. తేనెలొలికే పదాలతో సొంపుగూర్చే వాక్య విన్యాసంతో, అద్భుతమైన కథాకథన పద్ధతిలో పరిశోధనాత్మకంగా సాగింది మీ రచన. ఆ పుస్తకాన్ని చదవడమేగాక క్రొత్త కొత్త ప్రాంతీయమైన మాటలు మాకు నేర్చుకోవడానికి జిజ్ఞాస కలిగించింది.

***– అగస్త్యరెడ్డి వెంకురెడ్డి. తేది: 7-11-1983***

దీనిని గురించి ఎంతైనా వ్రాయవచ్చును. నాల్గవ తరగతి చదువుచున్న మా అమ్మాయి రోజూ దీనిని ఆసక్తితో చదువుతున్నది. ఆ పుస్తకము పూర్తయ్యేవరకు నాకు వేరే పుస్తకము చదవబుద్ధి కాలేదు. ఇంతటి ఉత్తమ బాల సాహిత్యాన్ని సృష్టించిన మీ తండ్రిగారు బహుధా ప్రశంసనీయులు. ఈ గ్రంథానికి ఉత్తమ బాల సాహిత్యానికి యిచ్చే బహుమతి యిస్తే బాగుంటుంది. భారతీయ సంస్కృతీ వికాసానికి ఇలాంటి గ్రంథాలే ఎంతో అవసరం.

***– సూర్యదేవర రవికుమార్, వెటర్నరీ ఆఫీసర్. తేది: 9-3-1984***

మీరు సాదరంగా బహూకరించిన ఉప్పునూతల కథ చదివాను. స్థల పురాణాది విశేషాలతో కూడిన ఇటువంటి చారిత్రక రచనలు చిన్న పిల్లలకు కూడా అర్థమయ్యేట్లు ఇంత బాగా చెప్పినవారు ఎక్కువమంది లేరు. చరిత్రను ఇంత కమ్మగాను, ఇంత నిర్దుష్టంగాను చెప్పగలగటం ప్రత్యేకమైన గొప్ప కళ.

పద్యరచనలో మీ చేయి ఎంత కౌశలం గడిచిందో వచన రచనలోను అంతటి కౌశలం గడించింది. రెండు తీరుల రచనల్లోను మీరు కథ చెప్పే తీరు కొత్తకాంతులు వెదజల్లుతున్నది. ముఖ్యంగా ఇందుకు మిమ్ము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

***– వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 14-3-1984***



చూచుటకు బాలురనుద్దేశించినను పండితులు కూడ నోరు తెరుచుకుని చదువుచున్నారు. విషయమును ప్రవేశపెట్టుట యందు, విపులీకరించుట, ముగించుట యందు మీలోగల నేర్పు చాలామందిలో లేదు. మధ్య మధ్య పద్యాలు, శ్లోకాలు, జానపద గేయాలు మీ కృతికి బలము కనుపడని సామాజిక స్పృహ తీర్చిదిద్దితిరి. లింగమూర్తి అష్టమూర్తి గదా! 1. తమరిని కథకులు 2. నవలా రచయితలు 3.విమర్శకులు 4. చారిత్రకులు 5. కవులు 6. వేదాంతులు 7. పరిష్కర్తలు 8. బంధ కవితా చతురులు అనవలెను. మీ మూర్తులన్నిటికి అనేక నమస్కారములు.

***– రాచగుండ్ల చెంచలరావు. తేది: 22-3-1984***

భాతృకల్పులు శ్రీ కపిలవాయి లింగమూర్తి గారికి–

ఉప్పునూతల కథ వ్రాసి క్రొత్త ప్రక్రియకే నారు పోసితిరి. మీకనేక గ్రామముల గూర్చిన అనేక విషయములు స్పష్టాస్పష్టముగ తెలియును. మీ కలము నుండి ఇంకను కొన్ని గ్రామముల చరిత్ర ఊటలూరవలసి యున్నది. వట్టెము, వడ్డెమాను, గంగాపురము, కొల్లాపురము, గోపాలపేట ఇత్యాది ముఖ్యముగ ఈ గ్రామసీమలలో వెలసిన సాహితీ జ్యోతులు రెపరెపలాడిన ప్రతిభా వైజయంతికలు కాలగర్భములో కలిసిపోవుచున్నవి. అంతయు రాజకీయమైపోవుచున్నది. రంగడు గద్దనెక్కె, లింగడు ఎద్దునెక్కె, ఇపుడు ఏమి తెలియనవసరము లేనివాడు గద్దెనెక్కె. ప్రజలకేది యుపాదేయము? ఎయ్యది సంతరణ పథము? ఏది చదువవలె? మీ వంటి పండితుల స్థితిని చూచినప్పుడు నాకు శేషప్పకవి చెప్పిన “అధిక విద్యాధికు లప్రయోజకులైరి– పూర్ణశుంఠలు సభాపూజ్యులైరి” చొప్పు స్ఫురించును.

***– ఇరివెంటి కృష్ణమూర్తి. తేది: 6-4-1984***

మీరు స్థల చరిత్ర రచనా శిరోమణులని నా నిశ్చయం. ఎన్నో విషయాలు చెప్పినారు కాని (శబ్ద చర్చ) మీరు ఒక తాతా మనుమలకు, మనుమరాలికి ప్రాచీన గ్రామీణ జీవితం చెప్పితిరి. (అనుభవ విషయములు) ఇపుడేమో వీరు పట్నం వాసం జీవితానికలవాటు పడినారు. ఒక్కదినం కాఫీలేకుండా, అమితాబ్ పాటలు లేకుండా

బ్రతుకగలరా వీరు. కాబట్టి మీరు పరంధామయ్యతో పిల్లలకు చెప్పినదంతా వ్యర్థమనుటకు క్షమించండి....

ఉత్తరామ చరిత్రలో శ్రీరాముడంటాడే "దేహినో దివసాగతాః" అట్లనిపిస్తుంది. ఆ రోజులు మరలా వస్తాయా లింగమూర్తిగారూ! రావు. రావు-

***సర్దేశాయి తిరుమలరావు, అనంతపురం. 15-12-1984***

మీరు వ్రాసిన ఉప్పునూతల కథ అను పుస్తకము చాల బాగుంది. అందు చివర మీరు దర్శించిన శ్రీ కేదారేశ్వరుని ఆలయ సంపద హిమాలయ శిఖరమున ఉన్న రకరకాల ఆలయాలు చాలా బాగుంది. మీ పుస్తకం చదువుతుంటె నాకు చాలా ఆనందం కలిగింది. కథ చాలా బాగుంది. నేటి పుస్తక సమాజంలో ఆణిముత్యం అని చెప్పవచ్చు.

***- ఎస్.వి. జోగారావు కొడుకు. తేది: 25-7-1989***

## భాగవత కథాతత్త్వం

మహా భాగా! నమస్సుమస్సులు- మీరు సాదరంగా పంపిన మీ భాగవత కృతిని ఆప్యాయంగా అందుకున్నాను. సంతోషము. కృతజ్ఞుడను. కతిపయ భాగవత కథలకు మీరు కావించిన పరమార్థ వివరణ పకడ్బందీగా ఉంది. అసలు మీ వాఙ్మయ వ్యాసంగం చాల దొడ్డది. ఎందరో విశ్వవిద్యాలయాచార్యులు పెద్ద జీతాలు తీసుకుంటున్నారు తప్ప ఈపాటి వ్యాసంగం చేసినవారు మిక్కిలి అరుదు. గచ్ఛశివాస్తేపంథానస్సంతు- శెలవు. ***- యస్వీ జోగారావు. తేది: 8-12-1989***

భాగవత కథాతత్త్వం అందినది. కథా కథనమేగాక తాత్త్విక విషయములు పరిశీలనా దృష్టితో గమనించి, గ్రహించవలసినవెన్నియో సందర్భములగుట కథాతత్త్వాభిఖ్య సార్థకమైనది.

***- కుంటిమద్ది శేషశర్మ, తేది: 8-12-1989***



త్వదీయ భాగవత నిగూఢార్థ గవేషణాధిషణా కుశలత్వం, నిశిత పరిశీలనా నిపుణత్వం, సులభ సుందర రుచికర వచన రచనా పటుత్వం ఇత్యాదులకు నికషోపలం మీ భాగవత కథాతత్త్వం.

*కం॥ భవదీయ కృతమ్మగు భా।గవత కథా తత్త్వమనెడి గ్రంథమ్మందున్।*
*వివరముగ దెలిపితౌభా।గవత నిగూఢార్థములను కమ్మని శైలిన్॥*

***- వైద్యం వేంకటేశ్వరాచార్యులు, కర్నూలు. తేది: 12-12-1989***

ఈ భాగవత కథాతత్త్వం ఒక పరిశోధనాత్మకమైన రిసెర్చీ థీసెస్ అనడంలో సందేహంలేదు. చాలా అద్భుతమైన కృషి. ఇందులో అతిశయోక్తి లేదు.... (ఇది సుదీర్ఘమైన లేఖ)

***- వేదుల మీనాక్షీదేవి, రాజమండ్రి. తేది: 20-12-1989***

తమరు ఆదరంతో పంపిన భాగవత కథాతత్త్వం అందినది. అందిన తోడనే కనులకద్దుకొని అచ్చటచ్చట చూచితిని. ఎంత గంభీర విషయములు. ఎన్నెన్ని వివరణములు. ఆహా! యనుకొన్నాను. భాష వ్యవహారికమయ్యు రమణీయముగా సాగినది.

***- కొండేపూడి సుబ్బారావు. తేది: 23-12-1989***

పుస్తకం ఆసాంతం చదివి ఆనందించాను. శ్రీలింగమూర్తిగారి కృషి అపూర్వమైనది. సమగ్రమైనది. కథనం సరళంగా, నిరాఘాటంగా సాగింది. సాహిత్యాంశాలు, వాస్తవికాంశాలు ఇంచుమించు కూలంకషంగా చర్చించారు. స్వానుభవాన్ని, లోకజ్ఞతను చక్కగా ప్రదర్శించారు. మన ఆధ్యాత్మిక చింతనను నవీన పాశ్చాత్య విజ్ఞాన ప్రగతి లోతులను తూచి వ్యాఖ్యానించడం ఎంతో అందంగాను, ఉపయోగాత్మకంగాను ఉంది. ఏనాడో వార్తాపత్రికల్లో వచ్చిన విశేషాలను ఎలా సేకరించగలిగారో ఆశ్చర్యంగా ఉంది. అక్కడక్కడా మన ఆచార వ్యవహారాలను సమర్థిస్తూ చూపించి పుస్తకానికి అదనపు విలువను సంతరించాయి. ఈ పుస్తకానికి బహుళ ప్రచారం లభించాలని ఆశిస్తున్నాను.

***- గంటి శ్రీరామమూర్తి, అనకాపల్లి. తేది: 27-12-1989***

మీ భాగవత కథాతత్త్వం భారతీయ ఆధ్యాత్మిక తత్త్వాన్ని పలు కోణాల నుంచి ఆవిష్కరిస్తుంది నారాయణ కవచం, వాసుదేవాది చతుర్వ్యూహాలను గురించి ఇంకా అనేకమైన విషయాలను గురించి అవగాహన కల్గడానికి మీ గ్రంథాన్ని పారాయణం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. నీలి– మంజిష్ఠ– కుసుంభ రాగాలను మీరు వివేచించి చూపిన పద్ధతి అలంకారికులకు సర్వసమ్మతంగా ఉండడమేకాక ఆ దృష్టిలో ఆయా నాయికా నాయకులు తత్త్వాలను పరిశీలించవలసిన అవసరం ఉంది. మీ భావుకతకు భరతోపాఖ్యానం ప్రాస నియమాన్ని పోతన అతిక్రమించడంలోని ఔచిత్యాన్ని చూపడం, గజేంద్రమోక్షంలో ఇతివృత్త నిర్వహణలో రూపకంలో పులింగ శబ్దాన్ని స్త్రీ వాచకం చేయడం దగ్గర నుంచి పోతన ఔచిత్యాన్ని పాటించడాన్ని వివరించడం అద్భుతంగా ఉన్నాయి. ఎన్నో విషయాలు భావుకులకు, ఆధ్యాత్మ తత్త్వాన్వేషకులకు కూర్చిన సంక్షిప్త విజ్ఞాన సర్వస్వం మీ గ్రంథం.

***– వదలి మందేశ్వరరావు. తేది: 2-1-1990***

భాగవతంపై ఇంతటి కృషి ఇటీవల నేను చూడలేదు. మీ భాగవత కథా తత్త్వం చదివి జీర్ణించుకోవలెనన్న మీయంతటి వానికే సాధ్యం. ఒక్కొక్క చరిత్రయు అసామాన్యులకును అసామాన్యమే. ఈ కృషి ఎన్ని వసంతములు జరిగినదో గదా! ఇంత లోతుకు దిగి విమర్శించినవారు నేను చూచినంతలో ఎవరును కనుపడలేదు. చక్కని కృషి ఆలోచనీయమైన రచన.

***– కే. రామానుజాచార్యులు. తేది: 3-1-1990***

నేను నిన్న పనిమీద ఒంగోలు వెళ్లియుంటిని. ఆ సమయమున ఒక మహిళా సమాజమున మీ భాగవత కథాతత్త్వంపై ఒక అరగంట కొన్ని కథలపై చిన్న సమీక్ష వివరించాను. అందు ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆంధ్రాధ్యాపకురాలైన శ్రీమతి ఐ. కమలమ్మ, ఎమ్.ఎ., ఎమ్.ఎడ్. గారు చాలా సంతసించి మీ విలాసమడిగినారు.

***– కే. రామానుజాచార్యులు. తేది: 6-1-1990***



భాగవతములో మీ పరిశోధన, పరిశీలన చాలా శ్లాఘనీయమైనది. తత్త్వ జిజ్ఞాసువులకు మీ గ్రంథము శాంతిని కలుగజేసి కలి దోషమును దూరము కావిస్తుందని నా నమ్మకము.

***– ఎల్.వి. అప్పయ్య. తేది: 20-1-1990***

మీరు వ్రాసిన భాగవత కథాతత్త్వము పూర్తిగా చదివి ఇది వ్రాస్తున్నాను. మీకీ గ్రంథాన్ని వ్రాయటానికి ఎంత సమయం పట్టిందోగాని ఆ గ్రంథంలోని తత్త్వాన్ని అవగతం చేసుకోవటానికి భాగవతం విశిష్టతను అంచనా వేసికోవటానికి ఏండ్లూ పూండ్లు పడుతుంది. దశాబ్దాల తరబడి సాహిత్య పాఠాలు బోధించినవారు కాబట్టి అందునా పరిశోధక దృష్టి కలవారు కాబట్టి మీకీ కార్యం సుగమమైంది కాని ఈవిధంగా మరొకరు వ్రాయలేరనిపించింది. పురాణ కాలక్షేపం చేసేవారు గూడా భాగవత తత్త్వాన్ని కొంత చెప్పగలరు కాని వారు మీలా దాని మూల రహస్యాలను ఆధునిక శాస్త్రాలతో పోల్చి మాత్రం చెప్పలేరు. గ్రంథం చదువుతున్నకొద్ది నాకు కలిగిన ఆశ్చర్యం, ఆనందం ఇంతింత కాదు. మీ కృషి చరితార్థమయింది. నా హృదయపూర్వక అభినందనలు అందుకోండి.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 21-1-1990***

మీ భాగవత కథాతత్త్వ గ్రంథమును సాకల్యముగా జదివితిని. అది మీ యసామాన్య పరిశోధనానుభవమునకు, విజ్ఞాన నిరతికొక శిఖరాగ్రమువలె గాన వచ్చుచున్నది. మీ కృషి వందనీయము.

***– చేబ్రోలు చిన్మయ బ్రహ్మకవి,*** M.A., Ph.D., ***తేది: 7-3-1990***

గ్రంథమును సాకల్యముగా చదివినాను. చాలా ఆనందమైనది. ప్రత్యక్షమున మీ తండ్రిగారి ఆపార సాహితీ వైభవము, అనన్య రచనానైపుణి ప్రత్యక్షమైనవి.

***– దారా రామనాథ శాస్త్రి. తేది: 12-3-1990***

భాగవత కథాతత్త్వము అందుకొని నారాయణ కవచాదులు కొన్ని చదివాను. మీ ధోరణి చాల బాగున్నది. కొత్త రహస్యాలావిష్కరించారు. నారాయణ కవచం దైహికం కూడ అన్నది క్రొత్త భావం.

***– కొండూరి వీర రాఘవాచార్యులు. తేది: 31-3-1990***

మీరు వ్రాసిన భాగవత కథాతత్త్వము సుస్పష్టమైన శైలిలో మధురముగా భాగవత తత్త్వ విశేషము నా వంటి అతి తక్కువ తెలుగు భాషా పరిపక్వము కలిగిన వానికి కూడ సులభముగా అర్థమగు రీతిలో నున్నది. మీ పుస్తకమును భాషాభిమానముచేగాని, ఆధ్యాత్మిక చింతనముచేగాని అభిమానించిన వారిలోనేనొకడను.

***– డి. జగన్నాథము. తేది: 3-5-1990***

మీరు పంపిన భాగవత కథాతత్త్వము బాగున్నది. మంచి కృషిని చేసినారు. ఆలాంటి గ్రంథాలు మన జాతికి అవసరం.

***– కొండూరు వీరరాఘవాచార్యులు. తేది: 28-6-1990***

మీరందించిన పుస్తక విజ్ఞానము చాల గణనీయమయినది. ప్రస్తుతం 10 రోజులనుండి భాగవత కథాతత్త్వం చదువుతున్నాను. మరుగున పడిన అనేకానేక విషయాలు స్ఫురణకు వస్తుంటె మధురానుభవాన్ని పొందినట్లనిపిస్తుంది. పురంజన–అజామీళ మొత్తం 10 ఘట్టాలు కూడా అత్యద్భుతంగా వివరించారని గట్టిగా చెప్పగలను. ఇది ఋషిపుంగవులవంటి కొందరికే సాధ్యమని చెప్పవచ్చును. గంభీరమైన మీకు సరస్వతి ప్రసన్నమైనదని భావిస్తున్నాను.

***– రామడుగు నరసింహాచార్యులు, అశ్వాపురం. తేది: 4-8-1990***

మీ భాగవత కథాతత్త్వం చాలా విపులముగా మనోహరముగా నున్నది. మీ కృషి ఎంతయో ప్రశంసనీయము. పలుమారులు మీ పుస్తకము చదివి దీనిలో అప్పగించ వలసిన ఘట్టములను గుర్తుపెట్టుకొన్నాను.

***– డా॥ వి.ఎ. కుమారస్వామి, ప్రిన్సిపాల్, కేంద్రీయ విశ్వవిద్యాలయం.***
***తేది: 17-9-1990***



భాగవత కథాతత్త్వము నన్ను మిక్కిలి ఆకర్షించినది. మీ తండ్రిగారు చేసిన భాగవత కథా తత్త్వములోని అనేకములైన రహస్యములు, వారు చెప్పిన తీరు, విస్పష్టమైన నిర్ణయాలు నన్నాలోచింపజేసి పరవశింపజేసినది.

***– పొట్లపల్లి రామారావు. తేది: 11-10-1990***

శ్రీలింగమూర్తిగారు భాగవత పాత్రల పూర్వోత్తరాలను వివరించి వారి అమేయ జ్ఞాన సంపదతో పాఠకునికి భాగం పెట్టడం సంతోషించదగిన విషయం.

***– భరాగో. తేది: 10-12-1990***

శ్రీ లింగమూర్తిగారు సుమనస్సుజ్ఞేయమైన భాగవత మహాపురాణాన్ని క్షోదక్షమంగా మధించి, భావించి, అనుభవించి రహస్యాలనెన్నిటినో అక్షరబద్ధం చేసి కృతకృత్యులైనారు. ఒక మంచి గ్రంథం చదివిన సదనుభూతిని పొందినాను.

***– డి.ఎస్. దీక్షిత్, ఎమ్.ఎ., హిందూ కాలేజ్, గుంటూరు. తేది: 17-1-1991***

భాగవత కథాతత్త్వమును తమరాదరాభిమానములతో నంపియున్నారు. అది నా పూర్వ పుణ్యోదయంబులె నత్యేతరముగాదు. కారణమేమన నేనధ్యాత్మ రామాయణమును పూర్తిగా వ్రాసి ఫేర్ కాపి చేసియున్నాను. భారతములో కొన్ని పర్వములు వచనమున వ్రాసియున్నాను. దేవీ భాగవతము చివర కొన్ని స్కంథములు ఫేర్ కాపి కొదవ యున్నది.

శ్రీమద్భాగవతము, భగవద్గీత రెండింటి యందు నాకు గల ఆసక్తి మిక్కుట మైనను, ఎందులకో శ్రీమద్భాగవతమును పరిశీలనగ చదువు అవకాశము లభింపకున్నది. శ్రీమద్భాగవతమునకు ప్రత్యామ్నాయముగ శ్రీదేవీ భాగవతమును చదివినానని సంతృప్తి చెందియున్నను, శ్రీమద్భాగవతమును చదువుటకు తీరిక లేదని ఒక వంక యోచన చేయుచుంటిని.

తమరి భాగవత కథాతత్త్వమును ఒక పార్యగ్రంథముగా చదివినాను. నా ఆనందమునకు మేరలేకున్నది. ఇటీవలనే కొన్ని శ్రీమద్భాగవతమును సప్తాహము చేయ సంకల్పము నాలో నెలకొని యున్నది. తిరుపతి దేవస్థానమువారి భాగవతము విడి ప్రతులను త్వరలో సంపాదించగలను.

భాగవత కథలను వివరించుచు ప్రసక్తానుప్రసక్తముగ తమరు వివరించిన విశేషములు రసవన్మనోహరములుగ నున్నవి. పెక్కుమాటలేల- నేను ఇదివరలో శ్రీమద్రామాయణ పారాయణము పూర్తిగావించి, భద్రాచల శ్రీరామచంద్రుణ్ణి దర్శించి రెండుమార్లు శ్రీమద్రామాయణము పారాయణము చేసినాను. ఆ శ్రీరామచంద్రుని కృపవలన తమరు నాకీగ్రంథమును పంపుటకు ప్రేరణ కలిగినదని భావించుచున్నాను.

నారాయణ కవచము రామా& కం. వారు వివరముగనే అచ్చొత్తించియున్నారు కాని తమరి వివరణము సుబోధముగానున్నది.

God ful... Him self in many ways.

***– ఇసుకపల్లి సంజీవరాయ శర్మ, చందలూరు. తేది: 16-1-1992***

## గోదాదేవి కథ

తమరాత్మీయంగా నాకు బహూకరించిన గోదాదేవి కథ చదివాను. పన్నిద్ద రాళ్వారుల విశేషాలతో ఆరంభించి విష్ణుచిత్తుడు తన కుమార్తె గోదాదేవిని రంగనాథుని వెంట కాపురానికి పంపిన వీడ్కోలు ఘట్టంతో ముగించిన గోదాదేవి కథ పరమ హృదయాంగమంగా ఉన్నది. రాయలవారి ఆముక్తమాల్యద కనులముందు ప్రత్యక్ష మైనట్లున్నది.

ప్రస్తుత గ్రంథ ప్రస్తావనలో ప్రసక్తులైన శ్రీ చిక్కేపల్లి రామచంద్రరావు గారు, శ్రీ కోదండరామారావు గారు, శ్రీ సీతారామారావుగారు, శ్రీమతి సావిత్రమ్మగారు అందరు ఉదార హృదయులు. గ్రంథకర్తృ నివేదనలో కృతజ్ఞతలందుకున్న శ్రీమాన్ పెరంబదూరు శ్రీరంగాచార్యగారు, వైద్యం వేంకటేశ్వరాచార్యులుగారలు పఠిత్వ కృతజ్ఞతలు గూడ అందుకుంటారు.

స్మృత్యంజలి గీత కవయిత్రి నిర్మల కేశిరాజుగారు ఆలయాలతోనే ఆగక అత్యంత సన్నిహితులైన శ్రీ కపిలవాయి లింగమూర్తిగారిచే తమ యిష్టదైవాలపై శతకాలు వ్రాయించిన అంశం గూడ ప్రస్తావించడం చాలా బాగున్నది. నిర్మల కేశిరాజు నవ్య కవితా ధురంధర. ఆమెకు నా అభినందనలు. మీకు నా పునర్నమస్సులు.

***– వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 23-12-2008***



మీరు ప్రేమతో పంపించిన గోదాదేవి కథ ప్రతి చేరింది. మొదటి 26 పేజీలు చదివినాను. అద్భుతంగా వుంది. గ్రంథరచనా హేతువు గ్రంథ స్వభావం స్పష్టమయింది. "నీలాతుంగస్తనగిరి తటీ" శ్లోకం వేదాంత దేశికుల వారిదేనా అని నా సందేహం. (జన్మతః శ్రీవైష్ణవుణ్ణైనా) సంప్రదాయం తెలిసినవాణ్ణి కాదు. ముద్రణ బాగున్నది. మీ శైలి రమ్యంగా ఉన్నది. మీరు తమిళ గ్రంథ సముచ్ఛయాన్ని చదివి చక్కగా వ్రాసినారు.

***– లక్ష్మణమూర్తి. తేది: 24-12-2008***

మీరు ఆదరంతో పంపిన గోదాదేవి కథ అందింది. ద్రావిడ ప్రబంధాలు- ఆముక్తమాల్యద ఆధారంగా "అమ్మ" కథలు మీరు అద్భుతంగా పునర్నిర్మించారు. ప్రవాహ సదృశమైన మీ శైలి దానికి మరింత స్పృహణీయతను కలిగించింది.

***– కోవెల సుప్రసన్నాచార్య. తేది: 4-1-2009***

మీరెంతో ఆదరముతో పంపిన గోదాదేవి కథ గ్రంథాన్ని అందుకున్నాను. మరొక అమోఘమైన రచన మీ కలం నుండి జాలువారటం ఎంతో ఆనందాన్ని కలిగించింది. గోదాదేవి కథా కథనంలో అనేక వైష్ణవ సంప్రదాయాలను మీరు మీదైన రీతిలో చాలా సులభశైలిలో సూటిగా వివరించారు. భారతీయుల నిత్య జీవన విధానంలో కనిపించే వైవిధ్య భరిత సంప్రదాయాలు మీ రచనలో విశదీకరించబడి అవి సంప్రదాయాభిమానులకు మార్గదర్శకాలై, మనోరంజకాలై నిలుస్తున్నవి. తెలుగు సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు మీరు చేస్తున్న కృషి నిరుపమానము, అనితర సాధ్యము అనటం సత్యవాక్యమే. ఇతర పండితులకంటే భిన్నంగా మీరు సర్వజన్మనః కాములై యున్నందుకు నాకెంతో ఆనందం. మీ అద్వితీయ కృషికి నా హార్ధిక నమోవాకములు.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 5-1-2009***

సంప్రదాయ విశేషాల నిధిగా ఉన్నది. దివ్య ప్రబంధ కవితా వైభవాన్ని సమగ్రంగా కవితారూపంగా చక్కని సంవిధానంలో ఆవిష్కరించినారు. తిరుప్పావై ముప్పై పాశురాలను అతి సుందరంగా కథాగతిలో తీర్చిన వైఖరి నాన్యతో దర్శనీయంగా

ఉన్నది. మీ పరిశోధన పాటవం, వివిధ విషయ విజ్ఞానం, సముదాత్త వైదుష్యం గోదాదేవి కథలో ప్రతిభా సంపూర్ణంగా సాక్షాత్కరించినాయి. నాకు చాలా ఆనందం కలిగింది. శుభాభినందనములతో..

***– శ్రీ లక్ష్మణమూర్తి. తేది: 11-1-2009***

మీరు దయతో పంపిన గోదాదేవి కథ అందింది. కృతజ్ఞుడను. ఆసక్తితో చదివినాను. కృష్ణదేవరాయలవారు వ్రాసిన ఆముక్తమాల్యద చదువుచున్న అనుభూతి కలిగింది. అందునా ధనుర్మాస సందర్భంలో ఇంత మంచి పుస్తకం పంపినందుకు మీకు నా అభినందనలు.

***– ఎమ్. కులశేఖరరావు. తేది: 13-1-2009***

విష్ణుచిత్తులవారు ఆ మత సభలో పాల్గొని వాదప్రతివాదాలకోసం గాక సర్వ నిరూపణకు చేసిన తాత్త్విక చర్చ అన్యమతాలను కించపరిచేదిగాగాక వానిలోని బలహీనతలను వెలికి తీసేదిగా ఉంది. దానిని మీరు వివరించిన తీరు చాలా బాగుంది. ఈ లాంటి సందర్భాలలోనే రచయిత పరిణతి, లోకజ్ఞత, శాస్త్ర విజ్ఞానం, తాత్త్విక చింతన బయటపడతాయి. దీనికి మీరాధారాలెందుండి స్వీకరించినా రచనలో నవ్యత, లోకజ్ఞత, శాస్త్ర పరిశీలన, సంప్రదాయ వివరణ అడుగడుగునా కనిపిస్తాయి. పుస్తకం చివరలో భారతదేశంలో మతాల పరిణామం గూర్చి సంక్షిప్తంగానైనా చెప్పే ప్రయత్నం చేసినారు.

***– దాచేపల్లి దుర్గయ్య. తేది: 27-8-2009***

## స్వర్ణశకలాలు

సార్థకమైన సముచితమైన పేరు. ముందుగా మామకీన ప్రస్తావన చదివాను. ఒక్క పద్యం ఈ ఒక్క పద్యం అంటు పుస్తకం మొత్తం చదివాను. మొత్తం చదివిన తరువాత అనిపించింది. అబ్బా! ఎంత గొప్ప వివరణ గదా అని. ఈ రచనకు నిజంగా చెబుతున్నాను మీరు మాత్రమే సమర్థులు. బంగారపు పని సాంకేతిక పదాలు



వాటిమీద అధికారం, అనుభవం, విజ్ఞానం కలవారు మాత్రమే ఇది వ్రాయగలరు. మీ రచన బంగారు తునక. ప్రస్తావిక శ్లోకాలు బలేగా ఉన్నవి. ఈ వయస్సులో గూడ ఇంత చేవగలిగిన రచన చేస్తున్నారంటె అది వాణీ ప్రసాదమే. పుస్తక రచనకంటె ప్రచురణ పరాధీనమైనపని కనుక కష్టమైన ఈ రోజుల్లో మీరు ఇన్ని ప్రచురిస్తున్నారంటె రామలక్ష్మణుల లాంటి మీ కుమారుల శ్రమ అనుకుంటాను. పుస్తకం చివరనున్న మీ పరిచయం ఇతర రచనలతో మీ వృద్ధరూపం కాదు విరాట్స్వరూపం కనపడ్డది. మీకు నా భక్తి పూర్వక నమస్కారాలు.

***– డా॥ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి. తేది: 9-3-2002***

పంచదాయులైన స్వర్ణకారుల దుకాణం వారి కుంపటి– పట్టుకారు– కమ్మచ్చు– పట్టెడ– కట్లెల సంచి మొదలగు పరికరాలు మనుబ్రహ్మ త్వష్టబ్రహ్మ సంతతీయులు కొలిమి సమ్మెట వారి పరికరాలను సూర్యచంద్రోదయాస్తమయాలలో పోల్చుటలో విశ్వబ్రాహ్మణుల స్థాయి అత్యున్నతస్థాయిని కలిగించి మీ జన్మ సార్థకం చేసికున్నారు.

***– వానపాముల సత్తయ్య. తేది: 12-8-2002***

## సత్యనారాయణ వ్రత కథా సంకీర్తనం

## ఉమామహేశ్వరం- హరికథ

పై రెండు పుస్తకాలు సావధానంగా చదివాను. పరిశోధనాత్మకమైనవి. చేపూరు పెద్దలక్ష్మయ్యగారిని గురించి మీ గురించి ఎన్నో క్రొత్త విషయాలు తెలుసుకోగలిగాను. సత్యనారాణ వ్రత కథా సంకీర్తనం ఉమామహేశ్వరం లోకానికెంతో మేలు కలిగించే గ్రంథాలు. సాహిత్య సంగీత నృత్య కళా పరమార్థం ఈ రెండు కరతలామలకం చేస్తున్నవి. సంకీర్తనా సాహిత్యం సంగీతతత్త్వ నిర్భవం ఉమామహేశ్వరం చి. పద్మాలయ భాగవతారిణి చేసిన హరికథాగానం ఎప్పుడైనా వినాలనిపిస్తుంది. మీ సాహిత్య కృషికి హృదయపూర్వకమైన జోహారు.

***– వి.వి.ఎల్. నరసింహారావు. తేది: 11-9-2004***

మీ మేనమామగారు రచించిన సత్యనారాయణ వ్రతకథా సంకీర్తనం చాలా చక్కగా ఉన్నది. కీర్తనలు హృదయాహ్లాదాన్ని కలిగిస్తు భక్తిభావాన్ని ప్రోదిచేస్తున్నవి. ముఖ్యంగా ఆటతాళ కీర్తనలు నాకు బాగా నచ్చాయి. సత్యదేవుని కథ నా స్కాంధపురాణాంతర్గతమయిందని చెబుతున్నారు గాని ప్రాచీన సాహిత్యంలో కథా సాహిత్యంలోనైనా దీని ప్రస్తావన కనిపిస్తుందా ! అన్నవర దేవాలయావిర్భావం ఆ తరవాతనే దీని వ్యాప్తి జరిగిందని నా భావన.

***– సూర్యదేవర. తేది: 29-4-2008***

## కావ్యగణపతి అష్టోత్తరం

కావ్యగణపతి అష్టోత్తరం పుస్తకం గణపతిని గూర్చిన పరిశోధన గ్రంథముగా నున్నది. అనేక విషయములు లోకమునకు తెలిపితిరి. ఇంతటి గొప్ప కార్యమును నిర్వహించి కృతార్థులైనారు. మీ కీర్తి చిరస్థాయినందుకొనినది. అవతారికలలో మీరు రాసినట్లు కవియైనవాడూరుకోలేడు. ఏదో ఒకటి గెలుకుతూనే ఉంటాడు.

***– అగస్త్యరాజు కుర్వేశ్వరరావు. తేది: 28-4-1998***

కావ్యగణపతి అష్టోత్తరం కృషికి సార్థకం లేదన్న విషయం మీ శ్రమ ధృవపరుస్తున్నది. ఒక మంచి అధికారిక విషయాన్ని సాధికారికంగా లోకానికందించిన మీ సాహిత్య వ్యవసాయమాదరణీయం. కావ్య గణపతిని గూర్చి విచారించాలని మీరు స్వీకరించిన విషయం చక్కనిది.

***– తలముడిపి బాలసుబ్బయ్య. తేది: 6-7-1998***

మీరు పంపిన కావ్యగణపతి అష్టోత్తర సంకలనం పూర్తిగా చదివినాను. నాకు తెలియని అనేక విషయములను తెలిసికొనగలిగినాను. సేకరించిన విషయాలు పొందుపరచిన రీతి చాలా బాగున్నది.

***– ఎర్రోజు లక్ష్మణాచార్యులు, మహబూబ్‌నగర్. తేది: 10-8-1998***



వివిధ గణపతుల విశేషాలను, గణపతులను స్మరించి కొల్చిన కవితా మూర్తులను, వాని పద్యాలను, వివరించి ఆ కావ్యాలను, కర్తలను, జ్ఞప్తికి తెప్పించారు. పరిశీలనాత్మకమైన రచన. మీరొనర్చిన అనితరసాధ్యమగు ఈ కృషి శ్లాఘనీయం.

మీ రచన కావ్యగణపతినేకాక చారిత్రక గణపతిని గూడ ప్రత్యక్షీకరించారు. గణపతి అష్టోత్తరం ఇందలి వివరాలు చాలాబాగున్నవి. మీవలెనే గణపతిని గూర్చి కన్నడంలో శ్రీధరమూర్తి అనే ఆయన వ్రాయగా దాన్ని మా మిత్రులు శ్రీ జానుమద్ది హనుమచ్ఛాస్త్రిగారు (కడప) తెలుగున అనువదించారు. అది పౌరాణిక చారిత్రక గణపతులలో ఉదాహరణాత్మకంగా ఉంది.

వయోవృద్ధులై యింకా రచన, గ్రంథ పరిశోధన, పరిశీలన, పరిష్కరణ చేస్తూ జీవితాన్ని సాహిత్యారాధనే ధ్యేయంగా చేసికొని మనుగడ సాగిస్తున్నారు. ధన్యులు

మీ సాహితీ కృషీవలత్వాన్ని మీకు మీరేగాక మీరు పండించిన పంటను చుట్టు వున్నవారందరికి పంచిపెడ్తున్నారు.

చిరాయుస్సంపదలిచ్చి ఆ భగవానుడు మీ అభీష్టసిద్ధిగా వర్తించి మరిన్ని సాహిత్య ఫలాలను మీ తోటలో పండించి మాకందించుగాక! శుభమస్తు మీ విధేయుడు.

***– ఎమ్.వి.సుబ్రహ్మణ్యం. తేది: 23-3-2001***

మీ కావ్య గణపతి చదివాను. చాలా బాగా సమగ్రంగా వ్రాశారు. ఎన్నో విషయాలు చెప్పారు. ఎన్నో తెలియని విషయాలు తెలిపారు.

***– తుమ్మపూడి కోటేశ్వరరావు. తేది: 20-9-2002***

గణపతిని గూర్చి మీరు వ్రాసిన విషయములు నాకెంతో ఆసక్తిని ఆనందాన్ని, జ్ఞానాన్ని ఇచ్చినాయి. ఈ పుస్తకంద్వారా వినాయకుని గూర్చి ఎన్నో విషయాలు తెలుసుకోగల అవకాశం లభించింది.

***– పంగులూరి హనుమంతరావు. తేది: 20-12-2007***

# రుద్రాధ్యాయం

మీ రుద్రాధ్యాయం రెన్నాళ్ళుగా నిర్విరామంగా అదే చదివాను. అట్లా చదివించిందీ గ్రంథం. పదకొండనువాదాలు ప్రతి పదార్థ తాత్పర్యాలతో అందరికి అర్థమయ్యేటట్లు ఎంతో వివరంగా వ్రాశారు. నమక విభూతులనే మీ పీఠిక కూడా ఎంతో ప్రయోజనకరంగా పఠితకు ఆత్మానందం కలిగిస్తుంది.

మాన్యులు ఎక్కిరాల వారికి, కొండూరివారికి కృతజ్ఞతలు చెప్పిన మీమనస్సుకు నా నమస్సులు. శ్రీ కె. శివానందమూర్తిగారు, ఆచార్య నేతి అనంతరామశాస్త్రిగారు మీ గ్రంథాన్ని గూర్చి వివరణ పద్ధతిని గూర్చి నాలాగే బాగా ఆనందించారు. ద్రవ్యదాతల హృదయ వైశాల్యాన్ని సచిత్రంగా కొనియాడటం సముచితమే. నమక చమకాలను సామాన్య పాఠకులు మీ వివరణవల్ల స్పష్టంగా తెలుకునే అవకాశం కలిగింది. ఇందుకు ముఖ్యంగా మీకు కృతజ్ఞతలు చెప్పాలి. నిర్విరామంగా రెన్నాళ్ల నుండి మీ రుద్రాధ్యాయం చదువుతుంటె ప్రస్తుతం శ్రీమతి నిర్యాణంలో, నిర్వేదంలో ఉన్న నాకు మానసికమైన ప్రశాంతత సమకూడింది. సద్గ్రంథ పఠన ఫలం ఇదేననిపించింది. సాహిత్యం ఇట్లాగే సార్థకమవుతుంది.

***– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 11-7-2005***

ఇది ఏకధాటిగా చదివినాను. చాలా విషయాలు వివరించినారు. ఎన్నో సంగతులు నాకు నూతనంగా స్ఫురించి సంతృప్తిని ఆనందాన్ని కలిగించినాయి. చాలాకాలం నాడు బందరు నాగలింగశాస్త్రిగారు ప్రచురించిన వైదిక గ్రంథంలో నమక చమక తాత్పర్య వివరణతోపాటు శివసంబంధమైన మరికొన్ని వేదమంత్రా లున్నవి. నమకం, చమకం అంటె ఏమి? వీటిని ఎప్పుడు ఎందుకు పఠిస్తారు? శివుడు అభిషేక ప్రియుడెందుకు? ఇట్లాంటి విషయం చాలా గ్రంథాలలో లభించలేదు. మంత్రోహీన స్వరంతో "వర్ణతోవా ఇంద్ర శతృర్వర్ధస్వ" అనేవి తన గుర్తులో ఉన్నా నమక చమకాలకు స్వరం ముద్రించకపోవటం గొప్ప లోపం ఉదాత్తానుదాత్త స్వరాల వల్లనే వేద భాషార్థ వివరణ నిలిచింది. దానికి స్వరమే ప్రాణం. అందుకే ప్రతివారు



చదువటం కుదరదు. ఇప్పుడు వీరొసంగినవి శ్లోకపాదాలుగా ప్రతిభాసిస్తున్న వనుకుంటాను. ఇట్లా విషయ వివరణ రుద్ర విషయక మంత్ర సర్వస్వమందించినారు.

***– డా. శ్రీరంగాచార్య. తేది: 28-7-2005***

మీరు పంపిన రుద్రాధ్యాయం చదివినాను. బాగున్నది. గుడాకేశుడన్నదానికి తాపీ ధర్మారావుగారు చెప్పిన అర్థం దట్టమైన వెంట్రుకలు కలవాడని సరియైన దనిపించదు. నిద్రను లేక తామస వృత్తిని జయించినవాడు (గుడాక +ఈశుడు) గూఢమంటేనే సాంద్రము లేక దట్టము అనే అర్థం పొసగుతుంది. ఇది నా సందేహము మాత్రమే.

***– గజానన్ ధామన్- మంథని. తేది: 28-11-2006***

మానాన్న పోలేపెద్ది వెంకటేశ్వర్లుగారు మహాన్యాసంలో పండిపోయినారు. 75 సంవత్సరాలు శ్రీ భీమలింగేశ్వరస్వామిని సేవించినవారు మా యింటి దైవం ఆయనే. భీమలింగేశ్వరస్వామి. అందువల్ల రుద్రాధ్యాయాన్ని చూడగానే నాకు పరమానందం కలిగింది. పుస్తకమంతటిని చదువుతాను.

***– పోలేపెద్ది. తేది: 24-6-2006***

బహు గ్రంథకర్తలైన శ్రీ కపిలవాయి లింగమూర్తిగారు సరళభాషలో సామాన్యులకు గూడ శ్రీ రుద్రాధ్యాయాన్ని అందుబాటులోనికి తెచ్చారు. గ్రాంథిక భాష చదవటం అలవాటు తప్పిన ఈ రోజుల్లో ఈ పుస్తకం వల్ల తెలుగు మాతృభాషగా కలవారందరు సులభంగా రుద్రతత్వం గ్రహించవచ్చు. బహు బిరుదభాజనులైన శ్రీలింగమూర్తిగారికి అభినందనలు తెలపండి.

***– చి. శివరామకృష్ణ శాస్త్రి, మచిలీపట్నం. తేది: 07-5-2006***

ఇది మీ సంస్కార ప్రతిబింబం. వేదమంత్రాలను ఈ కాలపు స్థితిగతులకు కూడా అన్వయించేలా వ్యాఖ్యానించటం అబ్బురపరచే విషయం. ఈలా వివరించటం ఇతరులకు సాధ్యంకాదని నాభావం. ఈ రీతి వివరణ వలన సాధారణ పాఠకులనేకులు గ్రంథస్థ విషయం, ఎద్దు జందెం, ఆసనాలు, చెట్లు గరిక, గోవు వంటివానికి ఒక సూచిక పుటసంఖ్యలో యిచ్చి వుంటె బాగుండేది అనిపించింది. మీ కృషికి నా నమోవాకాలు.

ఈ రుద్రాధ్యాయంలో మీ వివరణం పాండితీప్రకర్షగానున్నది. వైదిక శబ్దజాలంలో మీకున్న పరిశోధనాత్మక వైపశ్చితి ఎక్కడోగాని కనిపించదు.

**- ఎస్. లక్ష్మణమూర్తి.**



# ఉదాహరణలు

## కల్యాణోదాహరణం

ఉదాహరణ కావ్యం మా గురువుగారు నిడుదవోలు వేంకటరావు గారిని జ్ఞప్తికి తెచ్చింది. సార్వ విభక్తికంగా నడిచిన కళికోత్కళికలు, మంజుగతి, తురగవల్గన, వృషభగతి, వన మయూర, ద్విరద గతి, పద్మిని, కోమల గతి, ఉత్సాహ, ఉద్ధతగతులు, శాలినీ వృత్త హరిణగతులు, మయూర నారి లలిత గతులు- మంగళమహాశ్రీ లహరి గతులలో

"వైజయంతీ శ్రీనివాస మోజగూర్చె దీని-ధీవి
రాజితుండు లింగమూర్తి భూ జనంబు మెచ్చునట్లు"

నిజంగా భూజనంబు మెచ్చునట్లు వ్రాశారు మీరు భూ జనుల్లో నేను కవి జనుణ్ని గూడగదా! నాకు మెచ్చు గొలిపింది.

***- వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 2-3-2001***

## కళ్యాణ తారావళి

ఈ పెండ్లి పొలుపుకు కల్యాణ తారావళిని సంతరించారు. ముఖచిత్రం ముద్దులొలుకుతున్నది. ఇక మీరు వివరించిన పెండ్లి అర్థాలు వీరశైవ వివాహ పద్ధతి పిల్లలమర్రి పినవీరన మొదలైన మహాకవులు రచించిన పెండ్లిపద్యాలు తూము రామచంద్రారెడ్డి అలమేలుమంగా పరిణయం వరకు అన్ని ఎంతో హృద్యమంగా ఉన్నవి. కపిలవాయి లింగమూర్తి ఆశీఃపద్యాలు కామితములు తీర్చుచున్నవి.

***- వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 6-7-***

పాశ్చాత్య సంస్కృతీ ప్రభావానికి సంప్రదాయానికి తలవొగ్గి విలువైన ఆచారాలను తూతూ మంత్రంగా నిరాసక్తంగా మొక్కుబడిగా జరుపుకుంటున్న హిందూ

సమాజానికి కల్లపువారి పెండ్లి పొలుపు ద్వారా నాన్నగారందించిన వివాహ సంప్రదాయాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నవి. ప్రాచీనాంధ్ర కవుల వివాహ వర్ణనల విశ్లేషణ ఆసక్తిగా చదివించింది. అప్పకవి ప్రయోగించిన కంధర శబ్దం చింతలపూడి ఎల్లన మహీధర కన్యక శబ్దం యొక్క అనౌచిత్యాన్ని నాన్నగారు చెపితె కాని తెలిసిరాలేదు.

*– సూర్యదేవర. తేది: 29-4-2008*

## స్మృతిపథం - పాలెం ప్రగతి

స్థల పురాణం శాశ్వతత్వం పొదువుకున్నది వెంకటేశ్వరాలయం సుబ్బయ్యగారి నిర్మాణం వివరంగా చెబుతూ గ్రంథాంతంలో ఛాయాచిత్ర సహితంగా శ్రీ రంగాచార్య గారిని పేర్కొన్న పద్ధతి నాకెంతో ముచ్చట గొలిపింది. శ్రీరంగాచార్యుల గారిని గురించి నాకు తెలుసు.

*– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 12-3-2003*

## పునర్వసు శారద

మీ పునర్వసు శారదలో శారద రామాయణం గురించి డా॥ శ్రీ వెలుదండ సత్యనారాయణ (తారక గ్రంథ రామాయణం), ఆచార్య ఎస్.వి. రామారావు గారు (శ్రీరామ కథామృతం) కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిపినారు. నాకు తెలియనివి తెలిపారు. అసలీ కావ్యం ఒకటి ఉన్నదని మీ శ్రీరామ భక్త మండలి ద్వారా లోకానికి చూపిన మీకనేకానేక ధన్యవాదములు. కాలగర్భంలో కలిసిపోవుచున్నవని తెలిసి వెలికి తీసి వెలుగు చూపిన మీకు మరోపరి కృతజ్ఞతాపూర్వక నమస్సులు.

*– ఎమ్.వి. సుబ్రహ్మణ్యం. 24-2-2003*

(ఈ లేఖలో ఉన్న దానిపై నా చిన్న మనవి అని శ్రీ సుబ్రహ్మణ్యంగారు తమ పూర్వులొకరు శారద రామాయణం వ్రాసినట్లు శ్రీ విశ్వనాధ సత్యనారాయణ గారు



తెలిపినారని తమ వంశంవారు వేరువేరు పేర్లలో ఇతర స్థలాలలోను గొలకొండ రాజ్యంలోను వ్యాపించి వున్నారని అందువల్ల వలపట్ల వెంకటరామయ్య తమ శాఖలకే చెందిందంటాడేమోనని అభిప్రాయపడినాను. కాని గోత్రసూత్రాలు తెలుపలేదు) –

***కపిలవాయి లింగమూర్తి. 3-3-2013***

రజతోత్సవ సంచికతో మానాంది ఆచార్య కులశేఖరుల రామకథ, శ్రీ పరిగి బాబాగారి భరతుని ఆదర్శపాత్ర, శ్రీ వెల్దండ వారి రామతారక యోగము, సర్వశ్రీ అంజిరెడ్డి నాగభూషణం, రంగాచార్య, సత్యనారాయణ, ఆచార్య రామారావు గారు, కీ.శే. వలపట్ల వెంకటరామయ్యగారు అందరి అభిప్రాయాలు అమూల్యమైనవే.

శ్రీ శారద రామాయణ కీర్తనలు సంగీత దర్పుతోనే కాక కథా దృష్టిలో గూడ చిరస్మరణీయాలు. గ్రంథ ముద్రణ చిత్రాల అమరిక అన్ని హృదయంగమంగా ఉన్నవి. ఇంతమంచి పుస్తకాలు ఎంతో ఆప్యాయంగా పంపిన మీకు కృతజ్ఞుడను.

*– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 12-3-2003*

## సాలగ్రామ శాస్త్రం - పునర్ముద్రణ

చిరకాల తాళపత్ర గ్రంథాలు వ్రాతప్రతుల పరిశోధనాలయ డైరక్టరుగా పనిచేసిన నా పూర్వానుభవం తమ సాలగ్రామ శాస్త్ర గ్రంథ పఠనానికి ఎంతగానో ఉపకరించింది. మీ కృషి అమోఘం తెలుగుజాతి మీకు శాశ్వతంగా ఋణపడి ఉన్నది. మాన్యశ్రీ పుల్లెల రామచంద్రుడు వ్రాసిన పరిచయ పీఠిక మీ కృషిని ఎంతగానో అభినందించింది.

సాలగ్రామ క్షేత్ర యాత్రలో వెలువడ్డ గండకీ నది గాథలు, సాలగ్రామ లక్షణాలు, సాలగ్రామ వైవిధ్యం–శిలోత్పత్తి లక్షణం, గ్రాహ్యా శిలా నిర్ణయం, అవతార భేదాలు, బుద్ధ కల్కి మూర్తుల లక్షణాలు, కేశవ నారాయణ మూర్తుల లక్షణాలు, సాలగ్రామ శిలాపూజ విధి, సాలగ్రామ మాహాత్మ్యం, తులసీ దేవి చరిత్ర, తులసీ పూజా పద్ధతి, రుద్రాక్ష లక్షణం, గాయత్రీ, జప లక్షణం, మంత్ర లక్షణం, నిర్వచనం ఇన్ని విశేషాలు మీ పరిశోధన ఫలితంగా తెలుగు వారికందాయి. అందుకే అన్నాను తెలుగుజాతి మీకు శాశ్వతంగా ఋణపడి ఉన్నదని.

గ్రంథముద్రణ పరమ సుందరంగా ఉన్నది. చిత్రములు ఆత్మానందం కలిగిస్తున్నవి. రాళ్లపల్లి లీలావతమ్మగారు వారి కుటుంబ సభ్యులందరు ధన్యులు.

***– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 8-5-2008***

## శ్రీ రామోదాహరణం

రామోదాహరణం చదివాను. ఇపుడు చాలామంది అదియొక క్రీడగ వ్రాయుచున్న వాటిలో ఉదాహరణ ఒకటి. నిడుదవోలు వారి గ్రంథములో చేరనివి ఆనాటికే చాలా ఉన్నవి. స్తోత్రార్ణవం. బా. 3. లో రామాయణోదాహరణం కలదు.

***– విద్వాన్ కె. రామానుజాచార్యులు. తేది: 30-8-1983***

కాకునూరి అప్పకవి మహబూబ్‌నగర్ జిల్లా వాడని సంపాదకీయంలో మీ తండ్రిగారు, నీరాజనములో శ్రీ రంగాచార్యగారు వ్రాశారు. కానీ అప్పకవీయం రచించిన అప్పకవిది కామేపల్లి గదా! ఇది పల్నాడు తాలూకాలోదని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అప్పకవి వేరా? మీ తండ్రిగారి సంపాదకీయం బాగున్నది.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 9-3-1984***

## గీతా చతుష్పథం

మీ గీతా చతుష్పథం ఆధ్యాత్మిక జిజ్ఞాసువుల దాహం తీర్చేదిగానే కాక తులనాత్మక పరిశీలన చేయు పరిశోధకులకు గూడ మిగుల ఉపకరిస్తుంది. ఇటీవల హిందూ ధార్మికోపన్యాసాల పట్ల మొగ్గుచూపుతున్న వారికి మిగుల సహకారిగా నున్నది.

***– ఆశావాది. తేది: 7-6-2001***

పుస్తకం గెటప్ నీటుగా ఉన్నది. నాలుగు గీతలను భగవద్గీత పాఠకులకు చెప్పటానికి మీరనుసరించిన ప్రణాళిక చాలా చక్కగానున్నది. వీటి నింతకుముందు చాలామంది వ్రాసినారు గదా! మళ్లీ నేనెందుకు వ్రాయాలి? అనే ప్రశ్న అనవసరం.



దానికి విశ్వనాథవారే మంచి సమాధానమిచ్చారు. మీరు గీతలను చెప్పిన విధానం చాలా బాగున్నది. కథకంటె ఎప్పుడు కథనమే గొప్పది. కృష్ణుని వయస్సు భారత యుద్ధాన్ని గురించిన తేదీలనవసరం. సాహిత్య విషయమై మీ నిరంతర కృషి అభినందనీయం

***– పోలేపెద్ది. తేది: 16-5-2001***

నిగూఢ గీతా రహస్యాలను గీతా చతుష్పథంలోనికి తెచ్చి సర్వసుగమం చేసిన మీ ఔదార్యం మెచ్చదగింది. "హరిమయము విశ్వమంతయు హరివిశ్వమయుండు సంశయము పనిలేదు" అనే పోతన వాక్కుకు పదును పెట్టింది మీ వ్యాఖ్య.

గీతగీతలోన గీతను దర్శింప– జాతితో పనేమి జగతియందు
నరుని నుదుటి నీత నారాయణుని నోటి– దీక చెరిపివేయు భూతలాన

అనే పద్యం మీరే వ్రాశారు. నరుడంటె జగత్తులోని సర్వజనులకు ప్రతినిధి. మీరీ అర్థాన్ని అద్భుతంగా ప్రతిపాదించారు. మీ ఈ పుస్తకాన్ని గురించి ఎంతైనా వ్రాయాలి. ప్రస్తుతానికింతకంటె వ్రాయలేనేమో.

***– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 21-5-2001***

ఈ గ్రంథం మీ పరిశోధన ప్రతిభకు, పండిత పామరరంజకంగా విషయాన్ని చెప్పటానికి గీటురాయి. కృష్ణుని గురించి గీతలను గురించి మీరు చెప్పిన విషయాలు ఎందరికో తెలుసుకోదగినవి. నాకు మాత్రం వ్యక్తిగతంగా అంతగా రుచించలేదు. శ్రీకృష్ణుడు క్రీ.పూ. 1400 ప్రాంతంలో ఉన్న ఒక చారిత్రక పురుషుడు ధర్మాత్ముడు, యోగి అన్న విశ్వాసం కలవాడిని అందువలన.

అయినా మీ సాహిత్య పరిశ్రమను మనసారా అభినందిస్తున్నాను. అంతగా ఆ విషయాలను అలా అరటిపండు వలచి చేతిలో పెట్టినట్లు వ్రాయటం మీవంటి వారికే తగును.

***– సూర్యదేవర రవికుమార్. 29-5-2001***

మీ గీతా చతుష్పథాది రచనలు తత్త్వదర్శనాదికంగా ఎంతో ఉపకరిస్తవి. జీవితమంతా గ్రంథరచనకే ఉపయోగించే మీరు పరమధన్యులు.

***– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 11-7-2005***

## ఆత్మైక బోధ

యోగా నందావధూత ఆత్మైక బోధ సులభ శైలిలో చక్కగా సాగింది. దీనికి కూర్చిన పీఠికలో వేదమంత్ర రహస్యాలకు వివరణను నాన్నగారు చక్కగా విప్పి చెప్పారు తనదైన శైలిలో.

***– సూర్యదేవర. తేది: 29-4-2008***

యోగానంధావధూత ద్విపాదములను మలిచి సుఖాసీనుడై పలికిన సూక్తులు భక్తజనులకెల్ల బ్రహ్మరూపకమై, ముక్తిదాయకమై మోదమ్ముగూర్చె. ద్విపద రచనకు ముందు అవధూత గారిచ్చిన సమాచారం ఎంతో విలువయింది. ఫలశృతిగా కవిగారు చేసిన విన్నపం గూడ ఎంతో బాగున్నది. కన్యాదాత పరిచయం గూడ అభినందనీయం మరి పరిష్కరణ బాధ్యత స్వీకరించిన లింగమూర్తి మహోదయులు సాహిత్యారాధకులు గదా! పరిష్కరణ సర్వదా సమగ్ర సుందరం.

***– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 6-7-2008***

## కిశోర భారతి

ఆదరంతో మీరు పంపిన మీ గేయ ఖండికలు. కిశోరభారతి వచన కవితా సంహిత అందినవి. సంతోషం. కిశోర భారతిలో పైతృకముగా కవితా రచన ఈ కిశోర భారతిలోని ప్రతి కవితలోను కనిపిస్తుంది. దీని ద్వారా మీ చిరంజీవులు సమాజాన్ని నిశితంగా పరిశీలించి రచనలు చేశారు. నాటి భారతికి ఈ కవితలు మల్లె దండలు.

***– జానమద్ది హనుమచ్ఛాస్త్రి. తేది: 9-11-2011***



తమరు దయతో పంపిన కిశోర భారతి అందినది. మిక్కిలి కృతజ్ఞతలు. పూర్వం భారతిలో కిశోరబాబు, అశోక్‌బాబు కవితలు చదువుతు ఇవి పుస్తక రూపంలో వస్తే బాగుండును కదా అనుకునేవాడిని. తెలుగు కవితా రసజ్ఞులకు ఒక మధుచషకం దొరికేటట్లు చేసినారు. చాలా సంతోషం.

***– వ్యారక శేషాచార్యులు. తేది: 8-3-2011***

ఇప్పుడు కిశోర భారతి అనే పేరుతో ఈ కవితా సంపుటి ప్రచురితం కావటం ఆంధ్ర రసజ్ఞలోకానికి అపూర్వమైన కానుక. మా తెనుగు కవితలో నన్నయ మొదలుకొని శ్రీనాథ పోతనాదుల కవితా వైశిష్ట్యాన్ని ప్రస్తావించిన తీరు మన కవి కుమారుల ప్రతిభా పాండిత్యానికి నిదర్శనంగా ఉన్నది. చిన్న చేపలే పెద్ద చేపల్ని మింగుతున్నాయనటానికి గుర్తు ఈనాటి మినీ కవితలే అన్నారు. ఎంత గడుసుగా అన్నారు. “నాహం జానామి కేయూరే– స్వర్గాదపి గరీయసి”– “యదాహి” “మహ్యాం” “గ్లానిర్”ర్భవతి అన్న సంస్కృత సూక్తులను శీర్షికలు చేసి వ్రాసిన కవితలు మన కిశోర భారతి గుండె లోతుల్ని పాండితీ ప్రాగల్భ్యాన్ని పట్టిచూపుతున్నాయి.

***– వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 9-4-2011***

1980 దశకంలో భారతిలో కిశోరబాబుగారి రచనలు నా రచనలు తరచు వస్తుండేవి. ఆనాటి రచనలను ముఖ్యంగా కవితలను వారి స్మృతిగా ప్రకటించి సాహితీ మిత్రులు గొప్ప నివాళినర్పించారు. వీరికి నా అభినందనలు. బాబుగారు 2008లో స్వర్గస్థులైనారని కిశోరభారతి మూలంగా తెలుసుకుని ఎంతో విచారించాను. ఇన్నాళ్లు ఈ దుర్వార్త నా దృష్టికి రానందుకు విచారిస్తున్నాను. బలీయమైన విధి మీకు కలిగించిన వేదనకు బాధపడుతున్నాను.

***– సూర్యదేవర రవికుమార్. తేది: 1-7-2011***

## ఆబ్దిక విధానం

ఇక ఆబ్దిక ప్రయోగమంటారా! వైదికాగమ కర్మ విశేషాలు సుపరిష్కృతంగా సంఘటించారు. విద్వాన్ తాడిచర్ల వీరరాఘవశర్మగారు ధన్యులు. ఆయనగారు అంత్యేష్టి, అంతన్యాసం, శ్రాద్ధవిధి విపులంగా వివరించారు. నావరకు నాకు ఇంకా ఇంకా తెలుసుకోవాలనే ఆసక్తి కలిగించింది. మంత్రసహితంగా అబ్దిక ప్రయోగం వివరించారు. పితృపూజ, మండలపూజ, తర్పణములు అన్ని ఆసక్తిగా అధ్యయనం చేశాను. గ్రంథకర్తను, పరిష్కర్తను హార్థికంగా అభినందిస్తున్నాను.

***- వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 23-6-2009***

అబ్దిక ప్రయోగంలో మానవుడు మరణించిన తరువాత వ్యక్తి చేయవలసిన అపర కర్మల అంతరార్థమును చక్కగా తెలిపినారు.

***- జానుమద్ది హనుమచ్ఛాస్త్రి. తేది: 8-6-2009***

## అవధూత పూజా విధానం

శ్రీ భరత లక్ష్మయ్యగారి స్వీయ పరిచయం చాలా సమాచారం అందించింది. నిరాడంబరమైన ధ్యానాదులకు నైవేద్య ప్రసాదాలను ప్రస్తావించారు. మార్జనతో మొదలుపెట్టి మంగళహారతితో ముగించిన మంత్రాదికం మీ ఆగమ పాండిత్యానికి ప్రబల నిదర్శనంగా ఉన్నది. చూడగా చూడగా మీరే ఒక అవధూతగా దర్శనమిచ్చారు.

***- వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 6-7-***

## గండి ఆంజనేయ శతకం

జహంగీరు గారు మహమ్మదీయుడై ఉండికూడ ఆంజనేయ శతకం రచించటం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. వారి ప్రయత్నం హర్షించదగింది. ఆహ్వానించదగింది. మీరు స్వయంగా ఏమైనా రచనలు చేస్తున్నారా! సాహిత్యంలో మీ తండ్రిగారివలె మీరు నిరంతర కృషీవలులు కావలె.

***- సూర్యదేవర రవికుమార్. తేది: 16-2-2006***



## దైవ భైషజ్యం

తాము తరించి తమనాశ్రయించిన వారికి మార్గదర్శకులెందరో మన గడ్డపై ఉన్నారు. ఈ రచన మహర్షిగారు వ్రాసినా ప్రజ్ఞానిధులైన తమ సంపాదకత్వమున వెలువడుట మహద్భాగ్యము. తెలుగు వారికీ గ్రంథము వెలుగుబాట.

***- మైనంపాటి. తేది: 15-8-2007***

దైవ భైషజ్యం ప్రతిని నేను అద్దంకిలో గాడేపల్లి సీతారామమూర్తిగారింట్లో చూచినాను. చాలా విచిత్రంగా ఉంది. శ్రద్ధగా చదువుతాను.

***- శ్రీ లక్ష్మణమూర్తి. తేది: 20-12-2007***

## నారద గిరి

డా॥ వెలుదండ సత్యనారాయణగారి పరమార్థ కావ్యం నారదగిరి అందింది. అందగానే అలవాటు ప్రకారం అలవోకగా విహంగావలోకనం చేశాను. చాలా ఆనందం కలిగింది. ఇంత మంచి కావ్యాన్ని అంకితం తీసుకున్న మీరు ధన్యులు.

***- పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి. తేది: 26-7-2010***

ఈ మహా కావ్యం మీకు అంకితం చేయబడటం నాకు మహానందంగా ఉన్నది. శిష్యకోటి పాఠకలోకం మీ ఋణం తీర్చుకోవటం ఏమంత సులభం కాదుగదా!

***- వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 9-6-2010***

నారద గిరి ప్రబంధరచన నిర్దుష్టముగా ప్రౌఢముగానున్నది. కర్తకు మీ యెడలగల ప్రశ్రయభావం గొప్పది. పద్యాలనన్నిటినీ చదివినాను. ధారా గాంభీర్యం అసదృశంగా ఉన్నది. "శ్రీకైవల్య పదాభిలాష- నీవే ఆత్మవు ఆత్మాత్వాంకి" చక్కని అనువాదం. "నెమ్మొగమందు తమ్ములము వంటి" పద్యాలు కవితాశక్తి ద్యోతకాలు- ప్రతిభా వ్యుత్పత్తులు పుష్కలంగా ఉన్న కవి.

***- శ్రీ లక్ష్మణమూర్తి. తేది: 29-8-2010***

## బసవ పురాణ సారం

పూజ్యశ్రీ నాన్నగారి అమోఘ సాహితీ పరిశ్రమలో మరొక మణిపూస సాహిత్య లోకానికి లభించింది. సాధారణ కావ్య సాహిత్యం కంటె మత పరమైన పద్య సాహిత్యం పరిష్కరించటం ఎంతో కష్టసాధ్యం. దానిని సమర్థవంతంగా నిర్వహించి బసవ పురాణసారం సాహితీ ప్రియులకు సుపరిష్కృతంగా అందించటం అనితర సాధ్యం. ఈ రోజుల్లో అందుకు నాన్నగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

***- సూర్యదేవర రవికుమార్. తేది: 29-4-2008***

## ఝూంగీర్ నామా

పదవీ విరమణ ప్రబంధం- సంపాదకులు పరిష్కర్తలు మాత్రమే కాక ముఖ్యంగా ముందు మాట వ్రాసిన సాహిత్యారాధకులు కపిలవాయి కిశోర్‌బాబు ఆవశ్యం అభినందనీయుడు.

"శ్రీ వల్లభుడల్లా యీశుడు ఏ వేళను బ్రోచుగాక మంచి తనమునకు మారుపేర నదగిన ఝూంగీరునకు" ఈ గ్రంథం మంచి ద్విపద ఇందులోని రచన లభించిన రచయితలు అందరు సమర్థులైన కవి పండితులు శ్రీ రంగాచార్యగారితో మొదలై కటకం యాదగిరాచారిగారితో ముగిసిన రచయితల రచనలన్ని స్మరణీయాలు. వీటి అన్నిటి వెనుక కపిలవాయి అద్భుత హస్తం కదలుతూనే ఉన్నది.

***- వి.వి.ఎల్. నరసింహరావు. తేది: 6-4-2005***

## కర్పరాద్రి మాహాత్మ్యం

శ్రీ చంద్రయ్యగారి కృతం మీ పరిష్కరణలో మేధత్వం సంతరించుకొని పూర్వకవి మాహాత్మ్య కావ్యాలను తలపిస్తూంది. కవనము అట్టిదే. స్థానిక చరిత్రగల మహాత్ముల గాథలెన్నో తెలుగునాట తెలియకుండ ఉన్నవి. వానిని తెలిసినవారు కనుమరుగై పోతున్నారు. నేటి కవితా ప్రపంచం గట్టి గింజలను వదలి ఊకకై వెంపర్లాడి, అశక్తులై కవి చారిత్రకజ్ఞులు గాలికెగిరిపోయే గడ్డిగింజలవంటి రచనా సాహిత్యానికై శ్రమిస్తున్నారు. అలనాళ్లలో జానపద సాహిత్యంలో ఎన్నో భేదాలు లయభావం నియమ బద్ధంగా (ఛందో బద్ధం లేకపోయినా) హృదయరంజకంగా వ్రాతలేక వాయిలోనే గీతివలె జీవించి ఉండేవి. వచన వాక్యం రెండుమార్లు పఠించినా భావం పరారైపోయి వుంటుంది. దానిలో పాఠకులు శ్రోత పోలీసు ఎంక్వయిరీ చేయించాలి అన్నదానికి ఆగ్రహించక అనుగ్రహించండి. కఠిన సత్యంకదా మరి. చక్కని ప్రబంధ కావ్యం కర్పరాద్రి మాహాత్మ్యం వ్రాసిన కర్తగారిని పరిష్కరించి వెలుగు చూపిన మిమ్ము అభినందిస్తున్నాను.

***- ఎమ్.వి. సుబ్రహ్మణ్యం. 23-3-2001***



## చంద్రమౌళీశ్వర శతకం

సాహితీ మర్మజ్ఞా! కీ.శే. ఇమ్మడిబెట్టి చంద్రయ్యగారు వ్రాసిన కొండారెడ్డిపల్లె శ్రీ చంద్రమౌళీశ్వర శతకం అందులో మీ కలం చూపిన గ్రామ దర్శనం. మల్లెపల్లి శేఖరరెడ్డిగారి చంద్రమౌళీశ్వర దర్శనం శతకంలో విలువైన చరిత్ర గలవి. చంద్రయ్యగారి శతకం శతకాలలో ప్రసిద్ధులైన పూర్వులు ధూర్జటీత్యాది కవుల రచనా విధానం గోచరిస్తున్నది. చక్కని రచన. చంద్రయ్యగారు ధన్యులు.

***- ఎమ్.వి. సుబ్రహ్మణ్యం. 24-2-2003***

దీనికి మీరు మన వైద్యం వేంకటేశ్వరాచార్యులుగారు శ్రీ మల్లేపల్లి శేఖరరెడ్డిగారు గ్రంథ గుణాన్ని బాగా ఆవిష్కరించగలిగారు.

*శ్రుతి పారజ్ఞుడు తత్త్వచింతనుడు నిర్మోహాత్ముడైనట్టి అ*
*చ్యుత యోగీంద్ర తపో నివాస మిపుడున్ శోభిల్లె నీ పేరనూ*
*ర్జితమౌ కోవెల గోపురాల రుచులన్ శీతాద్రిపుత్రీ మనః*
*పతి సర్వేశర అచ్యుతార్చిత పదాబ్జాచంద్రమౌళీశ్వరా*

ఇటువంటి పద్యాలు భక్తకోటికి సాహిత్యవేత్తలకు పునఃపునః దర్శనీయాలు.